నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
17.8.2025





రక్షణ శాఖ ఆధ్వర్యంలో నడిచే విద్యా సంస్థలు

# సైనిక పాఠశాలలు



సూర్య
www.suryaa.com
17.8.2025
ఆదివారం అనుబంధం

# చైర్మన్‌తో ముఖాముఖి



'రివర్ట్' అనే ఒక వినూత్న క్యాన్సర్ చికిత్స విధానాన్ని అభివృద్ధి చెందటంతో క్యాన్సర్ కణాలను తిరిగి సాధారణ కణాలుగా మారుస్తుందన్న ఓ కథనం చదివా దీనిపై మీకు అందిన సమాచారం కొంత అందించండి

**– వీరవెంకట సత్యనారాయణ ఇల్లా, బుడుమూరు, శ్రీకాకుళం**

మీరు విన్నది నిజమే సత్యనారామణ గారూ... ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కోవడానికి శాస్త్రవేత్తలు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. ఈ పోరాటంలో భాగంగా కొరియా అడ్వాన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధకులు అద్భుతమైన ఆవిష్కరణను వెలుగులోకి తెచ్చారు. ఇప్పటి వరకు క్యాన్సర్ చికిత్స అంటే కేవలం క్యాన్సర్ కణాలను చంపడం లేదా వాటి పెరుగుదలను అడ్డుకోవడం మాత్రమే. కానీ ఈ కొత్త విధానం క్యాన్సర్ కణాల విధిని మార్చేస్తుంది. అంటే వాటిని మళ్లీ మామూలు, ఆరోగ్యకరమైన కణాలుగా మార్చేస్తుంది. ఈ విప్లవాత్మకమైన ప్రక్రియకు వారు "రివర్ట్" అని పేరు పెట్టారు.
సాధారణంగా ఒక కణం క్యాన్సర్ కణంగా మారడానికి ఒక నిర్దిష్ట సమయంలో ఒక "ట్రిగ్గర్ పాయింట్" ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ట్రిగ్గర్ను వారు "మాలిక్యులర్ స్విచ్" అని పిలుస్తారు. ఈ స్విచ్ ఒకసారి ఆన్ అయితే.. కణాలు తిరిగి వెనక్కి రాలేని స్థితికి చేరుకుంటాయి. అయితే క్వాంగ్-హ్యూన్ చో నేతృత్వంలోని కెఏఐఎస్టి బృందం ఈ "స్విచ్"ను కనుగొని.. దానిని తిరిగి మామూలు స్థితికి మార్చగలిగే సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఈ ఆవిష్కరణ క్యాన్సర్ చికిత్సలో ఒక కొత్త శకానికి నాంది పలకనుంది. ఈ పరిశోధనలో శాస్త్రవేత్తలు ఒక వినూత్నమైన కంప్యూటేషనల్ పద్ధతిని ఉపయోగించారు. ఒక కణం లోపల ఉండే జన్యు నెట్వర్క్ను బూలియన్ లాజిక్ ఆధారంగా మోడల్ చేశారు. దీని ద్వారా ఏ జన్యువులు ఆన్ లేదా ఆఫ్ అయితే కణం క్యాన్సర్ లక్షణాలను పొందుతుందో విశ్లేషించారు. వారు ఒక "మాలిగ్నెన్సీ స్కోర్"ను కూడా రూపొందించారు. ఇది ఒక కణం ఎంతవరకు ప్రమాదకరంగా ఉందో తెలియజేస్తుంది. ఈ కంప్యూటర్ సిమ్యులేషన్స్.. వారు జన్యువులను మానిప్యులేట్ చేయడం ద్వారా ఆ అధిక స్కోర్ను తగ్గించే మార్గాలను కనుగొన్నారు. ముఖ్యంగా పరిశోధకులు పెద్దప్రేగు క్యాన్సర్ కణాలపై ఈ పద్ధతిని పరీక్షించారు.ఎంవైపి- వైవై1 అనే రెండు జన్యువులు ఒక "టాగల్ స్విచ్" లాగా పని చేస్తాయని కనుగొన్నారు. ఈ స్విచ్ను ఒక దిశలో మార్చినప్పుడు కణాలు ప్రమాదకరంగా మారాయి. కానీ వ్యతిరేక దిశలో మార్చినప్పుడు అవి తిరిగి సాధారణ స్థితికి వచ్చాయి. ఈ ఫలితాలు కేవలం కంప్యూటర్ మోడల్స్కు మాత్రమే పరిమితం కాలేదు. రోగుల నుంచి సేకరించిన కణజాలం పై కూడా వారు దీనిని పరీక్షించారు. "రివర్ట్ సిస్టమ్ సూచించిన మరొక టార్గెట్ అయిన యుఎస్పి 7ను అడ్డుకున్నప్పుడు.. ఆ కణజాలం తమ సాధారణ నిర్మాణాన్ని తిరిగి పొందింది. ఈ ప్రయోగాలన్నీ కొత్త చికిత్స విధానానికి గట్టి పునాది వేస్తున్నాయి. ప్రస్తుతం ఈ రివర్ట్ ఫ్రేమ్వర్క్ ఇంకా ప్రయోగశాల దశలోనే ఉన్నప్పటికీ.. ఇది అపారమైన భవిష్యత్తును కలిగి ఉంది. కీమోథెరపీ, రేడియేషన్ వంటి సంప్రదాయ పద్ధతుల వల్ల కలిగే తీవ్రమైన దుష్ప్రభావాలను ఇది గణనీయంగా తగ్గిస్తుంది. అంతేకాకుండా ఈ సాంకేతికత కేవలం క్యాన్సర్ చికిత్సకే కాకుండా స్టెమ్ సెల్ బయాలజీ, టిష్యూ ఇంజనీరింగ్ వంటి ఇతర రంగాలకు కూడా ఉపయోగ పడుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రతిష్ఠాత్మక సైన్స్ జర్నల్ అడ్వాన్స్ సైన్స్లో ప్రచురితం అయ్యాయి. ఒక కణాన్ని నాశనం చేయకుండానే దాని లోపలి వ్యవస్థను సరిదిద్దడం ద్వారా దాన్ని సాధారణ స్థితికి తీసుకురావడం అనేది వైద్య రంగంలో ఒక సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఇది భవిష్యత్తులో క్యాన్సర్కు చికిత్స అందించే విధానాన్ని పూర్తిగా మార్చివేసే అవకాశం ఉంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుత మంత్రి వర్గంలో దాదాపు పది మందిపై అసంతృప్తిలో ఉన్నారని తెలిసి సీనియర్ నేతలలో ఆశలు పెరిగాయి. మార్పులు తప్పవని మొన్న జరిగిన మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు, తెలుస్తున్నాయి. మీరేమంటారు.

**– వి. రమ్కుమార్ రెడ్డి, విజయవాడ**

అవును రామ్ కుమార్గారూ... మంత్రులకు సిఎం వార్నింగ్ ల తర్వాత మళ్లీ పెద్దోళ్లలో ఆశలుపెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా సీనియారిటీ అని పక్కన పెట్టారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎప్పుడు బాధ్యతలను స్వీకరించినా ఖచ్చితంగా కొందరు కేబినెట్ లో ఉంటారు. గత మూడు సార్లు అదే జరిగింది. 1995, 1999, 2014 లో చంద్రబాబు కాబినెట్ ఆ ఫేస్ లే ఎక్కువగా కనిపిస్తాయి. కానీ 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ కూర్పులో కొత్త ముఖాలకు చోటు కల్పించారు. నాటి సీఎం అంటే అదేనంటూ... చంద్రబాబు మంత్రివర్గం సమావేశంలో మరొక మాట కూడా అన్న విషయాన్ని సీనియర్ నేతలు గుర్తు చేస్తున్నారు. 1995 నాటి ముఖ్యమంత్రిని తనలో చూస్తారని చంద్రబాబు చెప్పడాన్ని బట్టి చూస్తే నాటి నుంచి అనేక మంది మంత్రులు యాక్టివ్ గా ఉండేవారు. మీడియా సమావేశాలు ఎప్పటికప్పుడు పెడుతూ అప్పటి ప్రతిపక్షాలపై విమర్శలు తీవ్ర స్థాయిలో చేసేవారు. సబ్జెక్ట్ పై అవగాహన ఉండటంతో అనర్గళంగా మీడియా అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం చెప్పేవారు. నీటిపారుదల శాఖ కాని, హెూంశాఖ కానీ, విద్యుత్తు శాఖ కానీ, వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ ఇలా అన్ని శాఖలపై అందరూ పట్టున్న వారే కావడంతో విపక్షాల విమర్శలకు దీటైన సమాధానం గణాంకాలతో చెప్పేవారు. అయితే ఇప్పుడున్న కొత్త మంత్రుల్లో కొందరు, సీనియర్ నేతలుగా ఉన్న మరికొందరు ఎందుకో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలకు ప్రాధాన్యత కలిగిన శాఖలను ఇచ్చినప్పటికీ వారు సరైన టైంలో సరైన రీతిలో స్పందించలేదన్న కొరవ చంద్రబాబు లో స్పష్టంగా కనపడుతుంది. అది ప్రతిపక్షానికి అడ్వాంటేజీగా మారుతుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. భయమా? లేక అవగాహన లోపమో? తెలియదు కానీ గత ఏడాది కాలంలో మంత్రివర్గంలో చాలా మంది మౌనంగానే ఉంటుండటం విపక్షానికి వరంగా మారింది. సవాల్ కు ప్రతి సవాళ్లు లేవు. అలాగే విపక్షం చేసే కౌంటర్లకు తిరిగి కౌంటర్ ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో చంద్రబాబు మార్చేయాలన్న యోచనకు వచ్చినట్లు చెబుతున్నారు

**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

# రాయలసీమకు నామకరణం చేసిన తాత్వికుడు చిలుకూరి



**లెజెండ్**

దాదాపు 130 సంవత్సరాలు దత్తమండలాలు , సీడెడ్ జిల్లాలు అంటూ అవమాన కరంగా పిలుచుకునే ప్రాంతానికి రాయలసీమ అని గౌరవ ప్రదంగా పిలుచుకునే నామకరణం చేసింది చిలుకూరి నారాయణ రావు. 1946లో ఒక రేడియో ప్రసంగంలో చిలుకూరి నారాయణరావు తాను రాయలసీమ అన్న పేరును సూచించినందుకు గర్వపడు తున్నానని చెప్పుకోవటాన్ని ఎవరూ ఖండించలేదు. కాబట్టి ఈ పేరును చిలుకూరి నారాయణ రావే పునరుద్ధరించి ఉంటాడని భావిస్తున్నారు. 1800 సంవత్సరంలో నిజాం నవాబు ఎలుబడిలో ఉన్న నేటి సీమ ప్రాంతం సైనిక ఒప్పందంలో భాగంగా ఆంగ్లేయులకు నిజాము వదిలి వేయించు కున్నారు. అందుకే నాటి నుంచి సీడెడ్ జిల్లాలు అని పిలిచే వారు. సీడెడ్ అంటే అర్థం వదిలివేయించు కోవడం ఈ పేరు అవమానకరంగా ఉన్నదన్న పేరుతో ఆంగ్లేయులు దత్త మండలాలు అని కూడా పిలిచారు. ఇలా 1928 వరకు సాగింది. ఉత్తరాంధ్రకు చెందిన చిలుకూరి నారాయణరావు తెలుగు అధ్యాపకుడిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో చేరారు. ఈ ప్రాంతంలోని గొప్పతనాన్ని పరిశీలించి, ఇంత గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతానికి అవమాన కరంగా సీడెడ్ , దత్తమండలాలు అని పిలవడం సరికాదని భావించారు.
1928 నవంబరులో ఆంధ్ర మహాసభలు నంద్యాలలో జరిగాయి. ఆ సభలలో సీమ నేతల కోరిక మేరకు 17,18 తేదీన దత్తమండలాల ప్రథమ మహాసభ కడప కోటి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో చిలుకూరి నారాయణ రావు, ఘన చరిత్ర కలిగిన ఆ ప్రాంతానికి దత్త మండలం , సీడెడ్ జిల్లాలు అని పిలవడం సరికాదని శ్రీకృష్ణ దేవరాయలు ఏలిన ప్రాంతం కనుక రాయలసీమ అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఆ సభలో పాల్గొన్న పప్పూరి రామాచార్యులు , నీలం సంజీవరెడ్డిలు బల పరచడంతో సభ ఆమోదించింది. నాటి నుంచి రాయలసీమగా మారింది.

డా. చిలుకూరి నారాయణరావు (ఆగష్టు 9, 1889 - జూన్ 22, 1951) భాషావేత్త, చరిత్ర కారులు, సంస్కృతాంధ్ర పండితులు. మద్రాసు విశ్వ విద్యాలయంలో తొలిసారిగా తెలుగు సాహిత్యంలో పి. హెచ్. డి. చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఖురాన్ గ్రంథాన్ని అనువదించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు కావడం గమనార్హం.
ఆయన విశాఖపట్నం జిల్లా, పొందూరు సమీపంలోని ఆనంద పురంలో 1889, ఆగష్టు 9 న జన్మించారు. తండ్రి భీమాచారి. తల్లి లక్ష్మమ్మ. మాతృభాష కన్నడం. ఆయన శ్రీకాకుళం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, పర్లాకిమిడి, విజయనగరం లోని మహారాజా కళాశాలలో చదివి పట్టభద్రులయ్యారు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి తెలుగు, కన్నడం భాషలలో ఎం.ఏ. పట్టా పొందారు. పదకొండవ శతాబ్దం నాటి ఆంధ్ర భాష గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉత్తర సర్కారు జిల్లాలలో ఇంగ్లీషు బోధన విధానం ప్రచారం చేయటానికి కొంతకాలం పాఠశాల పరీక్షకులుగా పనిచేశారు. తరువాత అనంతపురం దత్త మండల కళాశాల (తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ)లో ఆంధ్రోపన్యాసకులుగా చాలాకాలం పని చేశారు. ఆయన ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చే 'కళాప్రపూర్ణ' బిరుదును, కాశీ సంస్కృత విద్యాపీఠంచే 'మహెూపాధ్యాయ' బిరుదును పొందారు. 'ఆంధ్ర బెర్నార్డ్ షా' అనే బిరుదుకూడ ఆయనకు దక్కింది.

చిలుకూరి నారాయణరావు గిడుగు రామ్మూర్తితో పాటు వ్యావహారిక భాషా ఉద్యమ ప్రచారానికి విశేష కృషి చేశారు. 1933 లో జరిగిన అభినవాంధ్ర కవిపండిత మహాసభ, నారాయణరావు అధ్యక్షతన ఆధునిక వ్యవహారిక భాషనే బోధన భాషగా ఉపయోగిం చాలని తీర్మానించింది. ఆలంకారికులు, వైయాకరణుల మధ్యలో తెలుగు కవులు నలిగి పోయారని భావించారు. అందుకే 1937లో వెలువ రించిన ఆంధ్ర భాషా చరిత్రను అప్పట్లోనే వాడుక భాషలో రాశారు.
మద్రాసు విశ్వ విద్యాలయంలో 1930 ఫిబ్రవరి ఆరోతేదీన తొలి సారిగా తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి. చేసిన పండితుడు ఆయనే. ఆయన 240 గ్రంథాలు వ్రాశారు. ఒకలక్షా యాభైవేల తెలుగు సామెతలు సేకరించారని చెపుతారు. నవ్య సాహిత్య పరిషత్తు తొలి అధ్యక్షునిగా పని చేశారు. శ్రీకృష్ణ దేవరాయ విద్యా పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షులుగా, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలు ద్రావిడ భాషలని కాల్డ్ వెల్ పండితుని సిద్ధాంతంతో చిలుకూరి విభేదించారు. తమిళ, మలయాళ భాషలకు సన్నిహిత సంబంధం ఉంది, తెలుగు భాషకు తక్కిన ద్రావిడ భాషలతో సంబంధం లేదు, స్వతంత్రమైన స్థానం ఉందన్న గ్రియర్సన్ వాదనతో చిలుకూరి ఏకీభవించారు. తెలుగు లోకి ఖురాన్ గ్రంథాన్ని అనువ దించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు. మొదటి "తెలుగు కురాను" (1925), రెండవ ముద్రణ 1938 పీఠికలో ఆయన ఇలా అన్నాడు "ఎన్నియో సమయములందు హిందువులకు, ముస్లిములకు కలిగిన కలహముల వలన ఆపద రానున్నపుడు ఈ యాంధ్రానువాదము ఈ రెండు మతముల వారికిని సామరస్యమును కుదిరించినది. ఇదియే గ్రంథకర్తకును, గ్రంథ ప్రకాశకులకును బహుమానము". అని పేర్కొన్నారు. ఉమర్ ఖయ్యూమ్ వ్రాసిన రుబాయత్లను ముత్యాల సరములు అనే పేరుతో తెలుగులో వ్రాశారు.
ఆయన1951, జూన్ 22 న పుట్ట కురుపు వ్యాధి వలన చెన్నైలో పరమ పదించారు.

**రామ కిష్టయ్య**
**సంగన భట్ల...**

**9440595494**

పాఠకుల లేఖలు




## ముఖచిత్ర కథనం

ఈ వారం రెండు దేశాల యుద్ధాలకు సాక్షిగా నిలచిన ఆలయం గురించి మాకు తెలియని విషయాలెన్నో వెల్లడిస్తూ, ప్రచురించిన వ్యాసం బాగుంది. సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్తి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**

**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

సాహిత్యం

## యుద్ధ 'నానీ'లు

చంపడం
మా ఉద్దేశ్యం కాదు
కానీజి
ప్రతీకారం
తీర్చుకోవడం మా
కర్తవ్యం.
నుదిటిన
సింధూరం నువ్వు
తుడిచేస్తేనేం
వీరుల
రక్తంతో వీర తిలకం
దిద్దుతాము.
భారతం
నేర్పలేదా?
స్త్రీ తలచుకుంటే
మరో కురుక్షేత్రమని.
సైనికాజిరక్తం
చిందిందని బాధపడకు
అదే
భరత మాతకు
సింధూరం.
ప్రత్యక్షంగా
పోరాడు
మా వీరుల
ప్రతాపం ఏంటో
తెలుస్తుంది.
ఎంత కాలం
దొంగ దెబ్బ తీస్తావు?
మా ఎదురు దెబ్బ
రుచి చూడు.
ఆయుధం
ఉందని విర్ర వీగకు
నీ ఆయుధం
పవిత్ర యుద్ధం
చేయలేదు.
వెంట్రుకవాసిలో
ప్రమాదం తప్పిందనా?
తప్పించింది
మేమే.
మీరు
మనుషులు అయితే
మతం పేరిట
మారణకాండ
సృష్టించరు.
తల్లికి
బిడ్డలంటే ఎంత ప్రేమో
భరత మాతకి
వీరసైనికులు కూడా
అంతే.
వీరులపై
మీ ప్రతాపం క్షమిస్తాం
సామాన్యుల పై మీ
ప్రతాపం
తల తీస్తాం.
సామాన్యులజి
మీదకు గన్ లు ఎత్తకు
నీ బుల్లెట్లకు
చింతకాయలు రాలవు.
ఒకసారి హింసిస్తే
సరే
మళ్ళీ మళ్ళీ
తప్పదు తప్పులేదు ఈ
సింధూరం
పవిత్ర యుద్ధం పేరుతో
మోసమా!
అయితే కాచుకో
మా కురుక్షేత్ర యుద్ధం.
దేవుడు ఉన్నాడు
అనడం
తప్పా?
మరీజి
మీ దేవుడెందుకు
మాకు.

**కర్ని మల్లికార్జున్,**
**6303744239.**

## నీలాకాశపు చత్రం

నీలాకాశపు చత్రం క్రింద
నేల తల్లిని నమ్ముకుని జీవించే
నిజమైన శ్రమజీవి రైతు.
నమ్మకమనే మంత్రాన్ని జపిస్తూ
నడి సంద్రంలో నావ పయనంలా
నిరీక్షిస్తాడు మంచి ఫలితానికై.
నలుదిక్కులా నగ్నంగా కనిపించే ప్రకృతిని
నాటిన ప్రతి విత్తూ మొలకెత్తాలని
నిత్యం నీరాజనాలు పలుకుతాడు.

నాగరికత ముసుగులో
నాలుగుగోడల మధ్య బందీలయ్యే
నగరజీవిలా కాకుండా...
నిండు చూలాలులా ఉండే పంటపొలాలను,
నరుల నిజాయితీని శంకించకుండా
నేత్రాలతోనే రక్షించు కుంటాడు !
నెత్తుటిని శ్రమ' దానం' గా వినియోగిస్తూ
నట్టింటికి నవ ధాన్యాలు చేరుస్తాడు !

నమ్మకద్రోహపు విధానాలెన్ని వున్నా
నీరుకారిపోకుండా
నిత్యాన్న పథకాలకు
నైవేద్యం వడ్డిస్తాడు ప్రతి రైతు
నరుల ఆహారానికై.
నిజమైన నేస్తానికి
నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్న కర్షకులకు
నమస్సుమాంజలులు.

**ఎ.సి.నాథ్.**
**9290434551.**

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు

1982, ఆగస్టు 9న జెనివాలో అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్ల సమావేశాన్ని జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది.

మేధావుల వర్కింగ్ కమిటీ

1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించింది.

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ప్రకటించింది. 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది.

ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు అంతరించి పోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్యరాజ్య సమితి చర్యలు చేపట్టింది.

1997లో గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులను కల్పిస్తూ, ప్రపంచ దేశాల ప్రతినిధులను తీర్మానానికి ఆహ్వానించింది. 143 ఐరాస సభ్యదేశాలు ఓటింగ్లో పాల్గొనగా 125 దేశాల ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు. 14 మంది తటస్థ వైఖరి తెలపగా, కేవలం నలుగురు వ్యతిరేకించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఈ సనాతన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నది. అందుకు ప్రతి దేశం కొత్త చట్టాలు రూపొందించడం, వాటిని అమలు చేయడం, తద్వారా జీవించే హక్కుతో సహా ఆధునిక మానవునికి గల అన్ని హక్కులూ వారికి ఇవ్వవలసి ఉన్నది' అని 1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 49/214 తీర్మానంలో పేర్కొన్నది. అప్పటి నుంచి గిరిజన హక్కులు, వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడు తుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు కూడా లేవు.

ప్రపంచంలో సుమారు ఏడు వేల భాషలు ఉంటే అందులో ఆదివాసీ తెగలు మాట్లాడే బాషలే నాలుగు వేలు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. నేడు అత్యధికులు మాట్లాడే, వాడే ఆరు భాషలు గతంలో అంతరించి పోయిన ఆదివాసీ తెగలు వాడినవే.

నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార ండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి.



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

సూర్య
17.8.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ

# పట్టుదల



సీతానగరం పాఠశాలలో వాసు తొమ్మిదవ తరగతి విద్యార్థి. అతడు చదువులో చురుకైన వాడు. తన తోటి పిల్లలతో సఖ్యతగా ఉండేవాడు. ఉపాధ్యాయులతోనూ కలివిడిగా ఉంటూ తన చురుకుదనంతో వారి అభిమానాన్ని చూరగొన్నాడు. వాసుకు చదువడం, రాయడం చాలా ఇష్టం. ఎక్కువ సమయం చదువుపైనే దృష్టి పెట్టి పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తూ తెలివైన విద్యార్థిగా ఉపాధ్యాయుల మెప్పు పొందే వాసు సహపాఠ్య కార్యక్రమాలపై పెద్దగా శ్రద్ధ చూపక పోవడంతో వాటిలో వెనుకబడి వుండేవాడు. ఆట పాటల్లోనూ, సంస్కృతిక కార్యక్రమాల పట్ల అతనికి ఆసక్తి తక్కువ. పాఠశాలలో వారం రోజుల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగనున్న సందర్భంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ వ్యాస రచన, వక్తృత్వ పోటీలు కూడా నిర్వహించుటకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం నిర్ణయించారు. తరగతుల వారీగా ఆసక్తిగల విద్యార్థులను ఎంపిక చేశారు. కాగా వాసు ఏ పోటీలోనూ పాల్గొనేందుకు ముందుకురాలేదు. చదువులో చురుకైన విద్యార్థైన వాసు  పాఠ్యేతర విషయాల్లో తటస్థంగా ఉండడం ఉపాధ్యాయులకు నచ్చలేదు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లోనైనా పాల్గొనాలని కొందరు ఉపాధ్యాయులు సూచించగా తనకు ఈ విషయంపై అసలు అవగాహన లేదని తాను ఆ పోటీల్లో పాల్గొంటే గెలవలేనని ఆందోళన వ్యక్తం చేస్తూ, తనను ఒత్తిడి చేయొద్దని వాసు ఉపాధ్యాయులను వేడుకున్నాడు.

ఈ విషయాన్ని గమనించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సార్ వాసును తన దగ్గరికి పిలిచి భుజం తట్టి ధైర్యం చెప్పాడు. పోటీలకు ఇంకా వారం రోజుల సమయం ఉన్నందున గాబరా పడవలసిన అవసరం లేదని స్వాతంత్ర్య దినోత్సవం అంటే ఏమిటి? ఈ వేడుకలు ఎందుకు జరుపుకుంటామో తాను వివరంగా చెబుతానని తెలిపాడు. విషయమంతా అవగాహన చేసుకునే సమర్థత ఉన్నందున వక్తృత్వం, వ్యాస రచన రెండింటిలోనూ చక్కగా పాల్గొని గెలుపొందగలుగుతావని ఆయన వాసుని ఎంతగానో ప్రోత్సహించాడు. మొదట వెనుకా ముందైనప్పటికీ శ్రీనివాస్ సార్ ఉత్సాహంతో ధైర్యం తెచ్చుకుని ఊపిరి పీల్చుకున్న వాసు, రెండు రోజులపాటు ఆ ఉపాధ్యాయుడి వెంటనే ఉండి విషయమంతా చక్కగా విని, చెప్పిన అంశాలు బాగా చదువుకొని అవగాహన చేసుకున్నాడు. తదుపరి వాసు ఉత్సాహంగా రెండు పోటీల్లోనూ తన పేరు నమోదు చేసుకుని, పోటీల్లో విజయం సాధించేందుకు తన ప్రయత్నాల్లో నిమగ్నమయ్యాడు. ఇంతలో పాఠశాలలో “స్వాతంత్ర్య దినోత్సవ” వేడుకలు ప్రారంభమయ్యాయి. కొందరు పిల్లలు రకరకాల ఆటలు పోటీలు,  సాంస్కృతిక  కార్యక్రమాలలో పాల్గొనగా, వాసు  సాంఘీకోపాధ్యాయుని ప్రోత్సాహంతో వ్యాస రచన పోటీలో పాల్గొని “స్వాతంత్ర్య దినోత్సవం” ప్రాధాన్యతను వివరించి అందరితో భేష్ అనిపించుకున్నాడు. తదుపరి జరిగిన వక్తృత్వ పోటీలో “స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు – ప్రాముఖ్యత” గురించి అనర్గళంగా మాట్లాడి ఉపాధ్యాయులను ఆశ్చర్యానికి గురిచేసాడు. న్యాయ నిర్ణేతలు రెండు పోటీల్లోనూ వాసునే ప్రథమ విజేతగా ఎంపిక చేశారు.

జెండా వందనం తదుపరి జరిగిన సమావేశంలో మిగతా విజేతలతోపాటు

వాసు రెండు పోటీల్లోనూ ప్రథమ బహుమతులు అందుకున్నాడు. తదుపరి సమావేశాన్ని ఉద్దేశించి అతడు మాట్లాడుతూ, తనను ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, వెన్నంటి ఉండి ధైర్యం చెప్పిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సారుకు వాసు సభాముఖంగా కృతజ్ఞతాభివందనాలు తెలిపాడు. నేర్చుకునే సమర్థతకు పట్టుదల తోడైతే తప్పకుండా విజయం

సాధించగలమనడానికి ఈ పోటీలలో తన విజయమే ఒక ఉదాహరణ అని సహచర విద్యార్థులకు తెలియజేశాడు.

వాసు శ్రద్ధను పట్టుదలను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. అప్పటినుండి వాసు పాఠశాల స్థాయిలో జరిగిన అన్ని పోటీల్లోనూ ఉత్సాహంగా పాల్గొని, ప్రతిసారీ బహుమతులు అందుకుంటూ ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మన్ననలు పొందాడు. పట్టుదల వుంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు.

నీతిః పట్టుదల ఉంటే లక్ష్యం సాధించడం సులభం

ఎడిటర్ గారికి నమస్సులు. ఈ బాలల కథ నా స్వీయ రచన. స్వాతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని రాశాను. మరే పత్రికకు ప్రచురణకై పంపలేదని హామీ ఇస్తున్నాను. దయచేసి మీ పత్రికలో ప్రచురించగలరని కోరుచున్నాను. కృతజ్ఞతలు.

నాగరాజు కామర్సు
(92480 93580)





# వేమన శతకం

తన విరక్తి యనెడి దాసి చేతను జిక్కి
మిగిలి వెడలవేక మిణుకుచున్న
నరుడి కేడముక్తి వరలెడి చెప్పడీ
విశ్వదాభిరామ వినుర వేమ! || 2 ||

సూర్య
www.suryaa.com
17.8.2025

# ప్రతి వ్యాపార ఆలోచన వెనుక ఒకే నమ్మకం

**Freshclock నుంచి PayinstaCard వరకు మీ ప్రయాణం అనేక రంగాల మీదుగా జరిగింది. ఈ మార్పులో మిమ్మల్ని నడిపించిన మూల విలువలు ఏమిటి?**

ప్రతి వ్యాపార ఆలోచన వెనుక ఒకే నమ్మకం ఉంది ౹ టెక్నాలజీ అనేది నిజమైన సమస్యలు పరిష్కరించాలి, రోజువారీ జీవనాన్ని సులభతరం చేయాలి. %ఖీతీవంప్చఃశ్రీ శీఛిఒ%లో కూరగాయల డెలివరీ సులభతరం చేయడం కానీ, %ఖుఎఱఅఞుఖుతీం%తో ఫైనాన్షియల్ టూల్స్‌కి కొత్త ప్రాప్యత ఇవ్వడం కానీ, ఎప్పుడూ ప్రభావం, సరళత, నమ్మకం పైనే దృష్టి పెట్టాను. ఇది రంగాల మధ్య మార్పు కాదు, నా లక్ష్యం యొక్క పరిణామం. ప్రతి దశ వినియోగదారుల మాట విని, వారికి ఉపయోగపడే విధంగా నిర్మించాల్సిన అవసరం నేర్పింది.

**2. PayinstaCard ను 'భారత్-ఫస్ట్' ఆలోచనతో రూపొందించారు. Tier 2, Tier 3 నగరాల్లో డిజిటల్ ఫైనాన్స్ కొత్తగా ఉపయోగించేవారికి ఇది ఎలా చేరువవుతుంది?**

మేము లోకల్ అవసరాలను లోతుగా అర్థం చేసుకుంటాము. అందుకు ప్రాంతాల వారీగా వినియోగదారుల ప్రవర్తనను అధ్యయనం చేసి, స్థానిక భాషా సపోర్ట్, తక్కువ డేటా మోడ్, సులభ UI, స్థానిక లావాదేవీ అలవాట్లకు సరిపడే ఫ్లోలను రూపొందించాము. అన్-గ్రౌండ్ ఏజెంట్లతో కలిసి ఆన్బోర్డింగ్, సపోర్ట్ ఇస్తాము. 'భారత్ కోసం' మాత్రమే కాదు .. 'భారత్‌తో కలిసి' తయారు చేయడమే మా విధానం.



సాయి కృష్ణ ముసునూరు,
పేయ్ ఇన్స్టా కార్డ్ డైరెక్టర్ & CEO

**3. క్లిష్టమైన పాయింట్ సిస్టమ్ బదులు పారదర్శకత, రియల్ క్యాష్ రివార్డ్స్ ఎందుకు?**

పాయింట్ సిస్టమ్లో విలువ స్పష్టంగా ఉండకపోవడం, రిడీమ్ చేయడం కష్టతరం కావడం, పెద్ద మొత్తంలో పాయింట్లు కూడగట్టాలి కావడం వల్ల వినియోగదారులు నిరుత్సాహపడతారు. ఇండియాలో ₹50,000 కోట్లకుపైగా రివార్డ్స్ వినియోగం కాకుండా మిగిలిపోతున్నాయి. అందుకే మేము దేశంలోనే మొదటి రియల్ క్యాష్ రివార్డ్స్ ప్లాట్ఫాం అందించాము ౹ ఖర్చుపై ఎలాంటి పరిమితులు లేకుండా, వెంటనే ఉపయోగించుకునేలా. ఇది నమ్మకం, వినియోగదారుల నిబద్ధత రెండింటినీ పెంచింది.

**4. Edtech, Accessibility నుంచి Fintech వరకుటెక్నాలజీని ప్రభావం, సమగ్రతతో నిర్మించాలనే మీ లక్ష్యాన్ని ఏ అనుభవాలు ఆకారమిచ్చాయి?**

నా చిన్ననాటి అనుభవాల్లోనే పరిమిత విద్యా అవకాశాలు, ఫైనాన్షియల్ టూల్స్ లేకపోవడం వల్ల సమాజాలపై పడే ప్రభావం చూశాను. అందుకే టెక్నాలజీని అందరికీ అందించే దిశలో పని చేయడం నా బాధ్యతగా భావించాను. విద్యార్థులకు ఉచితంగా లెర్నింగ్ రిసోర్సులు ఇవ్వడం, దివ్యాంగులకు యాక్సెసిబుల్ ప్లాట్ఫార్మ్ అందించడం, ఇప్పుడు ఫైనాన్షియల్ రివార్డ్స్‌ని సులభతరం చేయడం ౹ ప్రతి ప్రయత్నం ఒకే లక్ష్యం కోసం, సమాన అవకాశాలు కల్పించడానికే.

**5. ఇండియా ఫిన్టెక్ రంగం వేగంగా పెరుగుతున్నా, ఎక్కువ కంపెనీలు అర్బన్ యూజర్లపైనే దృష్టి పెడుతున్నాయి. 'భారత్' వినియోగదారులపై వారు ఏమి మిస్ అవుతున్నారు? PayinstaCard ఆ లోటును ఎలా భర్తీ చేస్తుంది?**

చాలా ఫిన్టెక్స్ అర్బన్ వినియోగదారుల కోసం మాత్రమే డిజైన్ చేస్తాయి ౹ ఇంగ్లీష్ అవగాహన, హై-స్పీడ్ డేటా, ఫైనాన్షియల్ టర్మినాలజీపై ఆధారపడి. కానీ భారత్ వేరు. ఇక్కడి యూజర్లు తెలివిగా, ఆకాంక్షలతో, మొబైల్-సావీగా ఉంటారువారికి కావలసింది సింప్లిసిటీ, నమ్మకం, మరియు సంబంధిత సేవలు. %ఖుఎఱఅ-ఞుఖుతీం%లో మేము సులభ ఆన్బోర్డింగ్, మానవ సహాయం, స్థానిక భాషా కంటెంట్, చిన్న క్రెడిట్, యుటిలిటీ రివార్డ్స్, పేమెంట్ రిమైండర్స్ వంటి వాస్తవ అవసరాలను తీర్చే ఉత్పత్తులను అందిస్తున్నాం.

# భార్య అకారణంగా భర్తపై కేసు పెడితే!

- బీఎన్ఎస్, సెక్షన్ 85 దుర్వినియోగం తగదు - - తప్పు చేయని భర్తకు కేసు నుంచి ఉపశమనం
- బెదిరింపులతో వివాహ బంధం నిలవదు - - నిజమైన బాధిత స్త్రీ ఈ చట్టంతో రక్షణ

ప్రస్తుతం సమాజంలో చాలామంది భార్యా భర్తలు ఒకరిపై ఒకరు పెత్తనం చేయాలనో, పైచేయి సాధించాలనో, వారు చెప్పినట్టు భాగస్వామి మారుమాట్లాడకుండా వినాలనో వారి విలువైన కాలాన్ని వ్యర్థం చేసుకుంటూ.. లేనిపోని కేసులతో భార్యా భర్తల బంధాన్ని అపహాస్యం చేసుకుంటుంటారు. అంతే కాకుండా వీరితో పాటూ వీరి తల్లి తండ్రులను కూడా కేసుల్లో ఇరికించి మనశ్శాంతి లేకుండా చేస్తుంటారు. బయట వారు ఎవరో చెప్పిన మాటలకు ఇచ్చిన విలువ, సొంత భార్య/ భర్త మాటలకు ఇవ్వరు. దీనికి తోడు కొందరు ఇరుపక్షాల బంధువులు లేనిపోని కబుర్లతో ఓ చిన్న తగాదాన్ని ఎన్నో రూపాల్లో పెంచుతూ ఉంటారు. ఆ తగాదాలు చివరికి పెద్దవిగా మారి కోర్టుల్లో కేసులుగా మారుతుంటాయి. వీటివల్ల చుట్టూ ఉన్నవారు బాగుంటారు కానీ భార్యా భర్తలు మనశ్శాంతికి, ఆత్మీయ బంధాలకు దూరమవుతారని గుర్తించుకోవాలి. సమాజంలో పేరు ప్రతిష్టలు కూడా దిగజారుతాయి. కొన్ని సందర్భాల్లో భర్తను వదిలేసిన భార్యకు, భార్యను వదిలేసిన భర్త మాటలకు సమాజంలో విలువలేకుండా పోతుందని గుర్తించాలి. మరికొందరు దీనిని ఆసరాగా తెలియదు కానీ భార్యను చాలా చిత్రహింసలకు గురిచేస్తూ...మగాడిని కాబట్టి ఏదైనా చేయొచ్చు అనే భావనలో ఉంటారు. మరికొందరు భార్యలు అన్ని చట్టాలు మహిళలకే సపోర్ట్ చేస్తాయనుకొని, ఏ తప్పూ చేయని భర్తను, భర్త బంధువులను కేసులతో ఇబ్బందులకు గురిచేస్తుంటారు. కానీ ఇక్కడ గుర్తించాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే... వివాహం చేసుకున్న తరువాత భర్త/భార్య ఇదివరలో ఉన్న బ్యాచిలర్ జీవితాన్ని గడుపుతానంటే కాస్త కష్టమనే విషయం తెలుసుకోవాలి. కొన్నిటికి సర్దుకుపోవడం కూడా నేర్చుకోవాలి. మనం మనలా ఇదివరలా కాకుండా భార్య, భర్తకు నచ్చినట్టు, భర్త, భార్యకు నచ్చినట్టు జీవన విధానాన్ని మార్చుకోవాలి. అప్పుడే వారి వివాహ జీవితం సుఖమయం అవుతుంది. లేదూ... నాకు నచ్చినట్టు నేను ఉంటాను, అడ్జస్ట్ కాలేను అనుకుంటే.... భాగస్వామిని ఇబ్బంది పెట్టేకన్నా వివాహం చేసుకోకుండా ఉండటమే మేలు.తప్పని సరిగా వివాహం చేసుకోవాలనే నిబంధన, చట్టం మనదేశంలో ఎలాగూ...లేదుకదా... మరెందుకు పరిపక్వత లేని చేష్టలతో వివాహం పేరిట వేరొకరిని వారి బంధువులనూ...ఇబ్బందులు పెట్టడం. ఇక చాలా సందర్భాల్లో స్త్రీలు ఎక్కువగా నష్టపోతుంటారు, అనే భావనఃఇఃలో కొన్ని చట్టాలు స్త్రీల రక్షణ కోసం ఏర్పాటు చేయబడ్డాయి. వాటిలో ఒక చట్టం 'భారతీయ న్యాయ సంహిత (బీ ఎన్ ఎస్) లోని సెక్షన్ 85' దీనిని గుర్చి తెలుసుకుందాం. 'భారతీయ శిక్షాస్మృతి ఐ పి సి సెక్షన్ 498ఏ' స్థానంలో కొత్త క్రిమినల్ కోడ్ అయిన 'భారతీయ న్యాయ సంహిత (బీ ఎన్ ఎస్) లోని సెక్షన్ 85' ప్రస్తుతం అమలులో ఉంది. భర్త లేదా అతని బంధువులు భార్య పట్ల క్రూరత్వాన్ని ప్రదర్శిస్తే బీ ఎన్ ఎస్ లోని సెక్షన్ 85 ప్రకారం వారి పై భార్య కేసును పెట్టవచ్చు, రక్షణ పొందవచ్చు. ఈ సెక్షన్ ప్రకారం భర్త , అతని బంధువులకు కోర్టు నిర్ణయం మేరకు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుంది.



- చెన్నా ప్రమోదిని
అడ్వకేట్ & చైర్ పర్సన్
ఫర్ ది పీపుల్ న్యాయ సలహా కేంద్రం

ఈ నేరం గురించి ఖచ్చితమైన సమాచారం ఉంటే పోలీసులు ఈ సెక్షన్ ప్రకారం నిందితులను వారెంట్ లేకుండానే అరెస్టు చేయవచ్చు. ఈ సెక్షన్ను దురుద్దేశపూరితంగా కొందరు మహిళలు భర్త, భర్త తరుపున బంధువులను ఇబ్బందులు పెట్టేందుకు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని చాలా మంది అభిప్రాయం.

దీని ఫలితంగా ఈ సెక్షన్ ప్రకారం అరెస్టుకు ముందు ప్రాథమిక విచారణలు, రాజీ చేసేందుకు ప్రయత్నాలు వంటి చర్యలు ప్రవేశపెట్టబడ్డాయి. ఈ సెక్షన్ మహిళల రక్షణకు ఉద్దేశించినది. భర్త, భర్త బంధువులపై భార్య ప్రతీకారం తీర్చుకోవడానికి ఉద్దేశించిన చట్టం కాదన్న విషయం గుర్తించాలి,

ఈ కేసులో భార్య,భర్త ఇరువురూ తెలుసుకోవలసిన విషయాలు:

. దంపతులు తమలో తాము గొడవ పడటం కంటే కౌన్సెలింగ్ ఉత్తమం.

తెలియక తప్పు చేయడం సహజం. ఆ తప్పుని క్షమించడం వల్ల బంధం బలపడుతుంది. ఈ విషయాన్ని భార్యా భర్త ఇరువురూ గమనించాలి. అదే పనిగా తప్పు చేస్తే మాత్రం ఈ సెక్షన్ ను ఉపయోగించొచ్చు.

౨ వేధింపులలో పాల్గొనని కేసుకు సంబంధం లేని వ్యక్తులను ఎప్పుడూ ఈ కేసుల్లో చేర్చకూడదు. . కేసును అడ్డుపెట్టుకొని భార్య డబ్బు డిమాండ్ చేయడం తగదు. కుటుంబ పెద్దలను, ఇరువర్గాలకు నమ్మకం ఉన్న వ్యక్తుల ద్వారా తగాదా పరిష్కారం కోసం ప్రయత్నించాలి. కొంతమంది బాధితులు ఫిర్యాదులోని విషయాలను పెద్దదిగా చూపి దానిని బలమైన కేసుగా మార్చడానికి తప్పుదారి పట్టిస్తారు ఇలా చేయకూడదు.

. ఈ కేసు యొక్క మొత్తం బలం బాధిత స్త్రీ అందించిన సాక్ష్యాల నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. ఫిర్యాదులోని విషయాలు క్షేత్రస్థాయిలోని వాస్తవాలతో సరిపోకపోతే కేసులు చాలా బలహీనంగా మారతాయి.

౨ నిందితులు దేశం విడిచి వెళ్లాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం ఉంటే, దానిని సంబంధిత దర్యాప్తు అధికారి దృష్టికి వెంటనే తీసుకురావచ్చు. అవసరమైతే, పోలీసులు అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలు లేదా సముద్ర ఓడరేవులను వారి నిర్బంధం కోసం అప్రమత్తం చేయవచ్చు.

**భర్త తప్పు లేకపోయినా, అకారణంగా భార్య ఈ సెక్షన్ క్రింద కేసుపెడితే భర్త ఈ సెక్షన్ నుంచి ఎలా రక్షణ పొందాలి?**

బి ఎన్ ఎస్, సెక్షన్ 85 ప్రకారం భర్త లేదా అతని బంధువులు ఈ తప్పుడు కేసు నుండి రక్షణ పొందడానికి, భర్తవెంటనే న్యాయవాదిని సంప్రదించి, తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడానికి ఆధారాలు సేకరించి, ముందస్తు బెయిల్ లేదా ఎఫ్ ఐ ఆర్ రద్దు వంటి రక్షణల గురించి ప్రయత్నించాలి. కేసు పెట్టిన భార్యతో తగాదాలకు దిగకూడదు, ఆమెను ఎట్టి పరిస్థితుల్లోనూ నిందించకూడదు, దూషించకూడదు. ఏదైనా కోర్టు ద్వారానే తగిన సమాధానం చెప్పాలి.

- **సాక్ష్యాలను సేకరించాలి:** ఆరోపణలను తోసిపుచ్చే అన్ని ఆధారాలను సేకరించండి. వీటిలో ఇవి ఉండవచ్చు:
  - కమ్యూనికేషన్ రికార్డులు: టెక్స్ట్ సందేశాలు, ఇమెయిల్లు, కాల్ లాగ్లు. ఆర్థిక రికార్డులు: బ్యాంక్ స్టేట్మెంట్లు, చెల్లింపు రికార్డులు. ఛాయాచిత్రాలు మరియు వీడియోలు.
  - సాక్షి సాక్ష్యాలు: ఎవరైనా సాక్షులు మీ నిర్దోషిత్వానికి అనుగుణంగా మీ తప్పులేదని సాక్ష్యం చెప్పగలిగితే వారిని సాక్షులుగా సిద్ధం చేసుకోవాలి.వైద్య రికార్డులు: భార్యపై ఎటువంటి శారీరక క్రూరత్వం జరగలేదు అని చెప్పే మెడికల్ రికార్డ్స్ సంపాదించాలి.
- **ఘర్షణను నివారించండి:** మీ జీవిత భాగస్వామిని లేదా వారి తరఫున గల కుటుంబ సభ్యులతో గొడవలు వద్దు.
- మీ మాటలను ఎంక్వైరీలోనూ, కోర్టులోనూ జాగ్రత్తగా మాట్లాడాలి. కోపంతో గల మాటలు, కేకలు ఎప్పుడూ న్యాయం చేకూర్చదు.
- **ముందస్తు బెయిల్:** మీరు అరెస్టు చేయబడతారని భావిస్తే, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత , (బి ఎన్ ఎస్ ఎస్) కింద ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవడం గురించి న్యాయవాదిని సంప్రదించాలి.
- **ఎఫ్ ఐ ఆర్ ను రద్దు చేయడం :** భార్య చేసే ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి మరియు తగినంత ఆధారాలు లేనట్లయితే, ఎఫ్ ఐ ఆర్ ను రద్దు చేసే అవకాశాన్ని ప్రయత్నించాలి .
- **న్యాయమైన దర్యాప్తుపై దృష్టి పెట్టండి:** పోలీసులు చేసే దర్యాప్తుకు సహకరించాలి, ఏటువంటి తప్పిదాలు లేకుండా చూసుకోవాలి.
- **మధ్యవర్తిత్వం మరియు పరిష్కారం:** కొన్ని సందర్భాల్లో, సమస్యను సామ-రస్యంగా పరిష్కరించడానికి కోర్టు మధ్యవర్తిత్వం సూచించవచ్చు.
- **ప్రతిదీ డాక్యుమెంట్ చేయండి:** కేసుకు సంబంధించిన అన్ని సంఘటనలు, పరస్పర చర్యలు మరియు ఆధారాల వివరణాత్మక రికార్డును ఉంచండి. ఇది మీ రక్షణకు కీలకం అవుతుంది.
- ఏ చిన్న సాక్ష్యం లభించినా జాగ్రత్తగా భద్రపరచాలి.
- భర్త చేసే ఆర్థికపనులు ఇతర పనులు ప్రతీది భార్యతో చర్చించి చేయటం ఉత్తమం. వీటిని భర్త, భార్యకు వాట్సాప్, మెయిల్స్, మెసేజ్, లెటర్ రూపంలో తెలిపరిస్తే ఇంకా మంచిది. ఎప్పుడైనా ఇటువంటి కేసుల్లో ఉపయోగపడతాయి.
- స్థిర, చర ఆస్తులను ఇరువురి పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకుంటే. స్త్రీకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వటం జరిగిందని నిరూపించవచ్చు.
- భార్యకు ఇచ్చే పెద్ద అమౌంట్ ఏదైనా ఫోన్ పే, చెక్, అకౌంట్ ట్రాన్సాక్షన్ ద్వారా చేస్తే మంచిది. ఇలా కొన్ని అంశాలతో భార్య పెట్టిన తప్పుడు కేసు నుంచి భర్త అతని బంధువులు ఉపశమనం పొందవచ్చు. కోర్టులకు ప్రతీది సాక్ష్యం రూపంలో అవసరం కాబట్టి సాక్ష్యాలను భద్రపరచుకోవాలి. చివరిగా ముఖ్య గమనిక ఏమిటంటే... భార్యా భర్తలు సాధ్యమైనంత వరకూ చిన్న తగాదాలను పెద్దదిగా చేసుకోకూడదు. కేసులతో కాలాన్ని వృధా చేయకూడదు. అతి క్రూరమైన కష్టాలు ఉంటేనే తప్పని పరిస్థితుల్లోనే బి ఎన్ ఎస్ సెక్షన్ 85 ను ఉపయోగించి స్త్రీలు రక్షణ పొందాలి.

**ఎం. శ్రీనివాసరావు, సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి,**

సూర్య
www.suryaa.com
17.8.2025
ఆదివారం అనుబంధం

తల్లిదండ్రులు - ప్రియుడు / ప్రియురాలు సాయంతో

# కన్నబిడ్డను హతమార్చడం

ఇటీవలి కాలంలో కొన్ని షాకింగ్ ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి %-% తల్లిదండ్రులే, తమ కొత్త ప్రియ సంబంధాల ప్రభావంతో, కన్నబిడ్డలను కడతేర్చడం. ఇది మన సమాజంలో మానసిక, నైతిక విలువలు ఏ స్థాయిలో దెబ్బతిన్నాయో చూపే విషాదకర ఉదాహరణ.




**1. కేస్ స్టడీ:**ఒక పట్టణంలో 28 ఏళ్ల సుమలత (మార్చిన పేరు) తన భర్తతో విభేదాల వల్ల విడాకులు తీసుకుంది. కొద్ది నెలల తరవాత, సోషల్ మీడియా ద్వారా ఒక వ్యక్తితో పరిచయం అయ్యింది. ఆ వ్యక్తి "నీకు స్వేచ్ఛ కావాలంటే నీ పిల్లను పక్కకు చేయాలి" అని ప్రోత్సహించాడు. మొదట ఆమె వెనకడుగు వేసినా, అతని మానసిక ఒత్తిడి, "మనిద్దరం కలిసి కొత్త జీవితం మొదలు ఎట్టాలి" అనే తప్పుడు కల్పన, ఆమెను బలహీన పరిచాయి.

ఒక రోజు, కోపం–అసహనం–అంధమైన ప్రేమ కలిసిపోయి, ఆమె తన 4 ఏళ్ల కొడుకును హతమార్చింది.అరెస్టు అయిన తరవాత, ఆమె కౌన్సెలింగ్‌లో చెప్పిన మాట – "నాకు ఇది తప్పని తెలుసు కానీ ఆ సమయంలో అతడే నా ప్రపంచం అనిపించాడు.

ఇది Relationship Addiction, Emotional Blindness, Moral Disengagement%కలయిక వల్ల జరిగిన విషాదం.

**2. "ఒక క్షణం, రెండు ప్రాణాలు" :** సంధ్య – ఇద్దరు పిల్లలకు తల్లి. భర్తతో సంబంధం బాగా లేకపోవడంతో, ఒక సహోద్యోగి పట్ల ఆకర్షితమైంది. అతనితో ఉన్న ప్రతి క్షణం ఆమెకు సినిమా సీన్‌లా అనిపించేది.

ఒక రోజు అతను చెప్పాడు "మన మధ్య ఈ బంధం నిజం కావాలంటే నీ గతం మాయమవ్వాలి." ఆ "గతం" అంటే – ఆమె పిల్లలు.

ఆ మాటలు విన్న క్షణంలో సంధ్య మనసులో రెండు భావాలు యుద్ధం చేశాయి ఒకటి: తల్లితనం, కాపాడాలనే బంధం.

**రెండోది: కొత్త ప్రేమ ఇచ్చే మత్తు.**

మత్తు గెలిచింది. కానీ, జైలులో మొదటి రాత్రి%ొ% ఆమె కళ్లలో తన పిల్లల ముఖాలు తిరిగొచ్చాయి. ఆమె గ్రహించింది –

"ప్రేమ అని నేను నమ్మింది, నిజానికి స్వార్థం మాత్రమే."

**1. మానసిక నేపథ్యం**

ఈ తరహా క్రూర నిర్ణయానికి వెనుక ఉన్న ప్రధాన మానసిక అంశాలు:

1. సెల్ఫ్–సెంటర్డ్ అటిట్యూడ్ %-%స్వార్థ ప్రేమ %-% "నా సుఖం కోసం ఎవ్వరిని త్యాగం చేయడానికైనా నేను సిద్ధం" అనే ఆత్మకేంద్రీకృత ఆలోచన.

2. ఎమోషనల్ బ్లైండ్నెస్ %-% ప్రేమ, లస్ట్, ఆకర్షణ వలన నిజం %-% తప్పు అనే తార్కిక బుద్ధి మందగించడం.

3. మోరల్ డిసెంగేజ్‌మెంట్ %-% "ఇలా చేయకపోతే నా జీవితం నాశనం" అనే తప్పుడు న్యాయీకరణతో నైతికతను పక్కన పెట్టడం.

4. అఫెక్టివ్ ఇంపల్స్ కంట్రోల్ లోపం %-% కోపం, అసహనం లేదా 'కొత్త జీవితం మొదలుపెట్టాలి' అనే ఉత్సాహం వలన ఆకస్మికంగా హింసాత్మక నిర్ణయం తీసుకోవడం.

**2. సైకాలజికల్ మూల కారణాలు**

Relationship Addiction - కొత్త సంబంధంలో లభించే ఎమోషనల్ హైకి బానిస కావడం.

* Domestic Violence / Abuse Background - కొందరు ఇలాంటి సంబంధాలలోకి వెళ్లడానికి పాత గాయాలు, అణచివేతలు కారణమవుతాయి.

* Personality Disorders - Antisocial Personality Disorder, Borderline Personality Disorder వంటి సమస్యలు మానవతా విలువలు తగ్గించవచ్చు.

* Fantasy-Driven Thinking - "మనం కలిసి కొత్త జీవితాన్ని ఆరంభించాలి" అనే సినిమాటిక్ ఊహ, వాస్తవం నుండి వేరుపరచడం.

**3. సమాజంపై ప్రభావం**

విలువల క్షీణత – కుటుంబ వ్యవస్థపై నమ్మకం దెబ్బతినడం.

పిల్లల సేఫ్టీ పై భయం – రక్తసంబంధంలోనే రక్షణ కోల్పోవడం.

మీడియా సెన్సేషనలిజం – ఇలాంటి సంఘటనలను అతి డ్రామాటిక్‌గా చూపించడం వలన మరికొందరికి తప్పు ధైర్యం రావడం.

**4. నివారణ –పరిష్కారాలు**

1. మానసిక ఆరోగ్య అవగాహన – ముఖ్యంగా సంబంధాలలోకి వెళ్లే ముందు Emotional Literacy & Conflict Resolution స్కిల్స్ నేర్పించడం.

2. హెల్ప్‌లైన్ %ఽ% కౌన్సెలింగ్ %-% హింస, సంబంధ సమస్యలు, ఆకస్మిక నిర్ణయాలు తీసుకునే వ్యక్తులకు తక్షణ కౌన్సెలింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి.

3. చట్టపరమైన కఠిన చర్యలు – పిల్లలపై హింసకు శిక్ష మరింత కఠినంగా అమలు చేయాలి.

4. సామాజిక విలువల పునరుద్ధరణ %-% పాఠశాల, మీడియా, కమ్యూనిటీ ద్వారా 'కుటుంబ బాధ్యత' అనే విలువను బలోపేతం చేయాలి.

**5. మానసిక హెచ్చరిక సంకేతాలు**

ఌ తల్లిదండ్రి తరచూ పిల్లల గురించి అసహనం లేదా ద్వేషభావం చూపించడం.

ఌ కొత్త సంబంధం వచ్చిన తరవాత కుటుంబ సభ్యుల పట్ల దూరం పెరగడం.

ఌ భవిష్యత్ గురించి "ఇవ్వాళే ఏదైనా %ఎతీుర్ఱఎ ఎ్ఱుఅన్తవ% చేయాలి" అనే మాటలు ఎక్కువగా రావడం.

పరిష్కారాలు:

1. Emotional Literacy విద్య %-% చిన్న వయసులోనే భావోద్వేగ నియంత్రణ నేర్పించడం.

2. Relationship Counselling - కొత్త సంబంధాలు మొదలుపెట్టే ముందు మానసిక సలహా.

3. కఠిన చట్టపరమైన చర్యలు – పిల్లల భద్రత కోసం.

4. సామాజిక విలువల పునరుద్ధరణ – కుటుంబ బంధాల ప్రాధాన్యం బోధించడం.

"ప్రేమ కొత్త జీవితం ఇవ్వగలదు % – కానీ అది రక్త సంబంధాలను త్యజించేంత క్రూరం కావడం ప్రేమ కాదు, అది స్వార్థం."

మన సమాజంలో భావోద్వేగ నియంత్రణ, నైతిక బలము మరియు మానసిక ఆరోగ్య జాగృతి లేకపోతే ఇలాంటి ఘటనలు మరింత పెరుగుతాయి. కాబట్టి వ్యక్తిగత సంతోషం కోసం మానవత్వాన్ని చంపే నిర్ణయం ఎప్పటికీ సరైనది కాదు.



డా.హిప్నో పద్మా కమలాకర్
కౌన్సెలింగ్ సైకో థెరపీస్ట్, హిప్నో థెరపీస్ట్
, 9390044031

# నన్ను సమస్యగా చూడకండి... నన్ను అర్థం చేసుకోండి!

## పిల్లల మౌనం వెనుక దాగి ఉన్న భావజాలాన్ని గుర్తించడమే నిజమైన సహాయం

నన్ను సమస్యగా చూడకండి%ొ% నన్ను అర్థం చేసుకొనే వారు కావాలి. ఇది కేవలం ఒక మాట కాదు, అనేక మంది పిల్లల మనసులో ప్రతిరోజూ వినిపించే మౌనంగా అరుస్తున్న ఆర్తనాదం. పెద్దలు ఈ ఆర్తనాదం ను వినగలుగుతున్నారా...... బిజీ జీవితంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తరచూ చిన్నప్పుడు పిల్లలు ఇంతే ఇలాగే చేస్తారు మీరు ఇంకా బుద్ధి ఎప్పుడు తెచ్చుకుంటారో అని సులభంగా కొట్టిపారేస్తారు. ఈ తేలికపాటి మాటలు పిల్లల మనసులో గాయాలుగా మిగులుతాయి. పిల్లలను నీకు ఏం కావాలి? అని అడిగినా, నీకు ఏం అనిపిస్తోంది? అని అడగడం మాత్రం చాలా అరుదు. ఈ తేడా వల్ల పిల్లలు తమ భావజాలాన్ని బయటపెట్టక మౌనంగా మిగిలిపోతారు. అలా వారి లోకానికి తలుపులు వేసినప్పుడు, పెద్దలు సహాయం చేయగల మార్గం మూసుకుపోతుంది.



**సహాయం కన్నా అర్థం కావడం ముఖ్యమే :** పిల్లలకు సహాయం అంటే పెద్దలు సాధారణంగా వస్తువులు ఇవ్వడం, సదుపాయాలు కల్పించడం లేదా సమస్యలను పరిష్కరించడం అని భావిస్తారు. కానీ పిల్లల దృష్టిలో సహాయం అంటే నా మనసులో ఏం జరుగుతోందో ఎవరైనా విని అర్థం చేసుకోవడం. ఉదాహరణకు, తరచూ కోపంగా ఉండటం అనేది అర్థం కాకపోవడం వల్ల నిరాశకు సంకేతం, తరచూ ఏడవడం అనేది ప్రేమ లేదా శ్రద్ధ లోపం అనిపించడం, చదవకపోవడం అనేది ఆత్మవిశ్వాస లోపం లేదా దోష భావన, తినకపోవడం అనేది లోపలి ఒత్తిడికి ప్రతిస్పందన, ఒంటరిగా ఉండటం అనేది భయం లేదా నిరాకరణ అనుభూతి. ఇవన్నీ సమస్యలు కాదు. సహాయం కోరుతున్న సంకేతాలు. వీటిని గుర్తించి స్పందించటం పెద్దల బాధ్యత.

**మానసిక ఆరోగ్యానికి అర్థం కావడం పునాది** మాస్లో అవసరాల సిద్ధాంతం ప్రకారం, భౌతిక అవసరాలు, భద్రతా అవసరాలు నెరవేరిన తర్వాత మనుషులకు అవగాహన చేసుకునే అవసరం వస్తుంది. తల్లిదండ్రుల భావపూర్వక అనుబంధం పిల్లల భావోద్వేగ భద్రతకు పునాది. పిల్లలకు అర్థం కావడం అంటే వారి మనసు భద్రంగా ఉందని భావించటమే. ఈ అనుభూతి లేకపోతే మాటల్లో అసహనం, ఊహలతో కూడిన మౌనం, అల్లరి, తార్కికం కాని కోపం, సామాజిక దూరం వంటి లక్షణాలు కనబడతాయి. వీటిని తప్పులుగా కాకుండా, భావజాలానికి గుర్తింపు కావలసిన సంకేతాలుగా చూడాలి.

**అర్థం చేసుకోవడంలో తప్పులు :** మనలో చాలామంది పిల్లలను అర్థం చేసుకోవడంలో అనుకోకుండా తప్పులు చేస్తాము. "ఇతను ఎప్పుడూ ఇలాగే ఉంటాడు" అనే ముందస్తు అభిప్రాయం, వింటున్నట్టు నటించడం కానీ మనసు పెట్టకపోవడం, "ఇది పెద్దల విషయం" అని పిల్లల భావాలను తక్కువగా చూడడం, ప్రశ్నలు అడగడం మానేయడం ౨ ఇవన్నీ పిల్లలు మనతో తమ మనసు పంచుకోవడం ఆపేలా చేస్తాయి. ఈ లోపాలను తగ్గించడానికి పూర్తి శ్రద్ధతో వినడం, అయితే నీకు ఇలా అనిపిస్తోందా?" అని తిరిగి చెప్పడం, భావాలను చిత్రాల రూపంలో అర్థం చేసుకోవడం, నిర్ణయాలలో పిల్లల భాగస్వామ్యం వంటి పద్ధతులు ఉపయోగపడతాయి. ఇవి పిల్లలతో భావనాత్మక బంధం పెంచే కీలక సాధనాలు.

**మార్పే పరిష్కారం :** ఇది అతని బలహీనత అని కాకుండా, ఇది అతని భావప్రకటన అని చూడటం పెద్దల మొదటి మార్పు కావాలి. పిల్లలకు ప్రత్యేక సహాయం అని కాకుండా, పిల్లలకు అర్థం కావడం అవసరమని గుర్తించాలి. పిల్లల మాటల మధ్య ఉన్న మౌనాన్ని వినడం, వెంటనే జడ్జ్ చేయకుండా ఆలోచనకు సమయం ఇవ్వడం, భయపడకుండా మాట్లాడే వాతావరణం కల్పించడం, పరీక్షలు కాకుండా ప్రశ్నలు లేని ప్రేమ చూపించడం. ఇవే నిజమైన పెంపకం లక్షణాలు. ఒక చక్కటి పద్ధతి. నా రోజు %-% నా మాటల్లో పుస్తకం. ఇందులో పిల్లలు ప్రతిరోజూ ఈ రోజు నాకు నచ్చింది%ొ%, నాకు కోపం వచ్చిందీ సమయంలో , నేను మౌనంగా ఉన్నాను ఎందుకంటే , మీరు నన్ను అర్థం చేసుకుంటే నేను ఇలా అనిపించేవాడిని%ొ% వంటి వాక్యాలను రాయడం. ఇది వాళ్లలో మాటలలో చెప్పలేని భావాలను బయటపెడుతుంది.

**నన్ను తప్పుగా చూడాలా :**

పిల్లలు మౌనంగా అడిగే ప్రశ్న మీరు నన్ను అర్థం చేసుకోకపోతే%ొ% నేను నన్ను తప్పుగా చూడాలా? ఈ ప్రశ్నకు సమాధానం పెద్దల చేతిలోనే ఉంది. వినికిడి, సహనం, తీర్పు లేని ప్రేమ ఇవి పిల్లలకు అందించగల అద్భుతమైన బహుమతులు. వారితో మాట్లాడేటప్పుడు ఫోన్ పక్కన పెట్టడం, వారు చెప్పిన మాటలను విలువను ఇవ్వడం, నీకు బాధగా ఉంది అనిపిస్తుంది, నిన్ను నేను అర్థం చేసుకున్నానా? అని పిల్లలను అడగడం, ఒక రోజు వారి భావజాలానికి టైటిల్ పెట్టమని అడగడం, వారిని చక్కదిద్దాలని అనుకునే ముందు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం. ఇవన్నీ పిల్లల జీవితానికి వెలుగుదీపం కావచ్చు. ఎందుకంటే పిల్లల మనసుకు నిజమైన ఆనందం వారు పెద్దలకు అర్థం కావడమే.



– డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి
రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్
9703935321

సూర్య
www.suryaa.com
17.8.2025
ఆదివారం అనుబంధం

## రక్షణ శాఖ ఆధ్వర్యంలో నడిచే విద్యా సంస్థలు

# సైనిక పాఠశాలలు



**భారతదేశంలో రక్షణ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నడిచే విద్యా సంస్థలు సైనిక పాఠశాలలు. ఇవి విద్యార్థులను జాతీయ రక్షణ అకాడమీ (చీణూ) ఇతర సైనిక సేవలకు సిద్ధం చేయడానికి రూపొందించారు. ఈ పాఠశాలలు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు, సైనిక శిక్షణ కలిపి సమగ్ర విద్యను అందిస్తున్నాయి. సైనిక పాఠశాలలు 1961లో భారత రక్షణ మంత్రి వి.కె. కృష్ణ మీనన్ ఆలోచనతో భారత సైన్యంలో నాయకత్వ లక్షణాలు గల అధికారులను తయారు చేయలనే లక్ష్యంతో సైనిక స్కూల్స్‌ను స్థాపించారు. విద్యార్థులకు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం , నైతిక విలువలను అందించి, వారిని ఇండియన్ నేవల్ అకాడమీ, ఆర్మీ, ఇతర రక్షణ సేవలకు సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యం. ప్రారంభంలో భారతదేశంలో 33 సైనిక పాఠశాలలు ఉన్నాయి.**

**షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి. 9949429827.**

భారతదేశంలో రక్షణ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నడిచే విద్యా సంస్థలు సైనిక పాఠశాలలు. ఇవి విద్యార్థులను జాతీయ రక్షణ అకాడమీ (చీణూ) ఇతర సైనిక సేవలకు సిద్ధం చేయడానికి రూపొందించారు. ఈ పాఠశాలలు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యకల ాపాలు, సైనిక శిక్షణ కలిపి సమగ్ర విద్యను అందిస్తున్నాయి. సైనిక పాఠశాలలు 1961లో భారత రక్షణ మంత్రి వి.కె. కృష్ణ మీనన్ ఆలోచనతో భారత సైన్యంలో నాయకత్వ లక్షణాలు గల అధికారులను తయారు చేయలనే లక్ష్యంతో సైనిక స్కూల్స్‌ను స్థాపించారు. విద్యార్థులకు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం , నైతిక విలువలను అందించి, వారిని ఇండియన్ నేవల్ అకాడమీ, ఆర్మీ, ఇతర రక్షణ సేవలకు సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యం. ప్రారంభంలో భారతదేశంలో 33 సైనిక పాఠశాలలు ఉన్నాయి. ఇవన్నీ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి. అదనంగా కొన్ని కొత్త పాఠశాలలు ప్రైవేట్-పబ్లిక్ భాగస్వామ్యంలో స్థాపించారు. ప్రైవేటు సెక్టార్‌లో కూడా కొన్ని పాఠశాలలను కేటాయించారు. 2022లో 39 పాఠశాలలు, 2025లో 41 సైనిక పాఠశాలల్ని ప్రైవేట్ సెక్టార్‌లలో ప్రారంభించారు. భారతదేశంలో ఇంకా అనేక సైనిక పాఠశాలలను ప్రారంభించారు. వీటిలో కొన్ని సైనిక పాఠశాలలు సరైన నిర్వహణ లేకపోవడంతో మూతపడ్డాయి. మనం నివసించే ప్రాంతంలోని సైనిక పాఠశాల మూతపడినంత మాత్రాన దిగులు చెందవలసిన అవసరం లేదు. మనకు సమీపంలో ఉన్న మరో సైనిక పాఠశాలలో చేరి విద్యాభ్యాసం చేయవచ్చు. ఈ స్కూళ్లు భారత సైన్యంలో అధికారుల కొరతను భర్తీ చేయడానికి, దేశవ్యాప్తంగా యువతకు సైనిక విద్యను అందించడానికి ఏర్పాటు చేశారు. మొదటి సైనిక స్కూల్ 1961లో మహారాష్ట్రలోని సతారా లో స్థాపించబడింది. ప్రస్తుతం2025 నాటికి భారతదేశంలో 33 సైనిక స్కూళ్లు మాత్రమే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్నాయి. వీటితో పాటు మరికొన్ని ప్రైవేటు సెక్టార్‌లలో పాఠశాలలకు గుర్తింపు నిచ్చారు. ఇవి వివిధ రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయి.

మిలటరీలో చేరాలంటే దేశభక్తితో పాటు దేహదారుఢ్యం, చురుకైన నడవడి చాలా అవసరం ఆర్మీలో చేరాలనే ఆలోచన ఉన్నవారు బాల్యం నుండే సైనిక పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తే వారి కెరియర్ ఉన్నతంగా ఉంటుంది. ఇక్కడ విద్యార్థినీ విద్యార్థులకు సామాన్య విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్స్, పబ్లిక్ స్పీకింగ్ ఇత్యాది రంగాలలో శిక్షణ నిస్తారు. ఆర్మీలో చేరేందుకు నిర్వహించే ఎన్డీఏ, సిడీఎస్‌తో పాటు ఇతర రక్షణ రంగ పరీక్షలతో పాటు, సివిల్ సర్వీసెస్, బ్యాంకింగ్, పోలీస్, ప్రైవేటురంగాల్లో విద్యార్థులు ఉద్యోగాలు పొందేందుకు చక్కటి శిక్షణనిస్తారు. సైనిక పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసేందుకు బాలురతో పాటు నేడు బాలికలకు కూడా అవకాశం కల్పిస్తున్నారు. దీనివల్ల రక్షణ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది.

**సైనిక స్కూళ్ల ముఖ్య ఉద్దేశ్యం**

భారతదేశంలో సైనిక స్కూల్ అనేది ఒక ప్రత్యేకమైన విద్యా సంస్థ, ఇది యువకులను సైనిక విద్య, శిక్షణ, వ్యక్తిగత అభివృద్ధి ద్వారా భారత సైన్యంలో అధికారులుగా సిద్ధం చేయడానికి రూపొందించారు. ఈ స్కూళ్లు భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తాయి. సైనిక స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహించబడతాయి. అయితే ఈ స్కూళ్లు సైనిక అధికారుల కోసం మాత్రమే కాకుండా, విద్యార్థులకు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలు, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే సమగ్ర విద్యను అందిస్తాయి.

సైనిక అధికారుల తయారీ: సైనిక స్కూళ్ల ప్రాథమిక లక్ష్యం యువకులను నేషనల్ డిఫెన్స్ అకాడమీ (చీణూ) ఇతర సైనిక సంస్థలలో చేరేందుకు సిద్ధం చేయడం. ఈ స్కూళ్లు విద్యార్థులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి.

సమగ్ర విద్య: సైనిక స్కూళ్లు ((జదీూజు) సిలబస్‌ను అనుసరిస్తాయి. విద్యార్థులకు అకడమిక్ విద్యతో పాటు క్రీడలు, సాహస కార్యకలాపాలు, (చీజజ) (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) శిక్షణ, ఇతర సహపాఠ్య కార్యకలాపాలను అందిస్తాయి.

వ్యక్తిత్వ అభివృద్ధి: క్రమశిక్షణ, జాతీయ భావన, దేశభక్తి, బాధ్యత, నాయకత్వ లక్షణాలను విద్యార్థులలో నింపడం ద్వారా వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా మరియు సైనిక నాయకులుగా తీర్చిదిద్ది నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి కృషి చేస్తాయి.

దేశ సేవ: భారత సైన్యంలో చేరడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులకు అవకాశాలను అందించడం మరియు దేశ రక్షణ కోసం సన్నద్ధమైన యువతను సిద్ధం చేయడం. సైనిక పాఠశాలలు విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి పెంచడం.

సైనిక దళాలకు నాయకులను అందించడం: ఈ పాఠశాలల ప్రధాన లక్ష్యం విద్యార్థులను నేషనల్ డిఫెన్స్ అకాడమీ (చీణూ), ఇండియన్ నేవల్ అకాడమీ (×చీూ) వంటి సైనిక శిక్షణ సంస్థలలో ప్రవేశానికి సిద్ధం చేయడం. తద్వారా, భారత సాయుధ దళాలకు సమర్థవంతమైన అధికారులు, నాయకులను అందించడం.

ప్రాంతీయ అసమానతలను తగ్గించడం: సాయుధ దళాల ఆఫీసర్ కేడర్‌లో

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17.8.2025




ప్రాంతీయ అసమానతలను తగ్గించడం కూడా ఈ పాఠశాలల లక్ష్యాలలో ఒకటి. సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య: సమాజంలోని అన్ని వర్గాల వారికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల పిల్లలకు నాణ్యమైన పబ్లిక్ స్కూల్ విద్యను అందించడం. సైనిక పాఠశాలలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు కూడా సాయుధ దళాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశాలను కల్పిస్తాయి.

## సైనిక పాఠశాలలో చేరాలంటే ఎలా?

సైనిక పాఠశాలలో విద్య సీబీఎస్ఇ పాఠ్యాంశాన్ని అనుసరించి ఉంటుంది. ఈ ప్రతిష్టాత్మక వ్యవస్థలో భాగం కావడానికి 6వ తరగతి మరియు 9వ తరగతిలో ప్రవేశం కోసం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఙూ×ఙూజుజు) నిర్వహిస్తారు. గణితం, భాష, సాధారణ జ్ఞానం, ఇంటెలిజెన్స్ టెస్ట్‌లు ఉంటాయి. రాత పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ, వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కఠినమైన ఎంపిక ప్రక్రియ అత్యంత అర్హులైన, ప్రతిభావంతులైన విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తుంది. ఈ పరీక్షలో గట్టిగా పోటీ ఉంటుంది. ఎంపికైన విద్యార్థులు రాష్ట్రాల వారీగా కేటాయించిన కోటా ఆధారంగా స్కూళ్లలో చేరతారు. ఈ స్కూళ్లలో బాలురు, బాలికలు ఇద్దరూ చేరవచ్చు. గతంలో బాలురకు మాత్రమే పరిమితం. కానీ ప్రస్తుతం బాలికలకు సైతం సైనిక పాఠశాలలో విద్యాభ్యాసం చేసే అవకాశం కల్పిస్తున్నారు. వీరికి సైనిక శిక్షణతో పాటు, క్రీడలు, ఎన్‌సీసీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్), సాహస కార్యకలాపాలు, యోగా ఇత్యాదివి భాగంగా ఉంటాయి. విద్యార్థులలో క్రమశిక్షణ, బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (ఙూ×ఙూజుజు) ద్వారా ప్రవేశం, ఇందులో రాత పరీక్ష, ఇంటర్వ్యూ, వైద్య పరీక్ష ఉంటాయి. అబ్బాయిలు, బాలికలు ఇద్దరూ అర్హులు. కొన్ని పాఠశాలలు ఇటీవల బాలిక ల కు కూడా తెరిచాయి. రిజర్వేషన్ విధానం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఇతర వర్గాలకు వర్తిస్తుంది. హాస్టల్ సౌకర్యంతో పాటు ఆధునిక గ్రంథాలయాలు, క్రీడా మైదానాలు, శిక్షణ కేంద్రాలు ఉంటాయి. రక్షణశాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర సంస్థల నుండి స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. సైనిక స్కూల్‌లో విద్యతో పాటు సైనిక శిక్షణ, వ్యక్తిగత అభివృద్ధిపై అదనపు దృష్టి పెడతాయి. పాఠశాలలు చక్కటి విద్యను అందిస్తాయి, కోర్ సబ్జెక్టులను ఆచరణాత్మక శిక్షణతో అనుసంధానిస్తాయి. విద్యార్థులు వివిధ అథ్లెటిక్ కార్యకలాపాలను అభ్యసించగల శారీరక దృఢత్వాన్ని పెంచే కోర్సులలో పాల్గొనగల విస్తృతమైన క్రీడా సౌకర్యాలను కలిగి ఉన్నారు. అభ్యాసం, జ్ఞానాభివృద్ధిని పెంపొందించడానికి సుసంపన్నమైన తరగతి గదులు, గ్రంథాలయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లతో విద్యా వాతావరణం మెరుగుపడుతుంది. సైనిక స్కూళ్లలో కఠినమైన రోజువారీ షెడ్యూల్, క్రమశిక్షణ ఉంటుంది. ఇది విద్యార్థులను సైనిక జీవనశైలికి సిద్ధం చేస్తుంది. హార్స్ రైడింగ్, షూటింగ్, రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాలు విద్యార్థులలో సాహస భావనను పెంచుతాయి.

## మనదేశంలో ప్రసిద్ధ సైనిక పాఠశాలలు

ప్రారంభంలో మనదేశంలో కేవలం 33 సైనిక పాఠశాలలు మాత్రమే ప్రారంభించారు. వాటి వివరాలు రాష్ట్రాల వారీగా.

ఆంధ్రప్రదేశ్: కోరుకొండ సైనిక్ స్కూల్ - విజయనగరం జిల్లా, కోరుకొండ. కలికిరి సైనిక్ స్కూల్ - చిత్తూరు జిల్లా, కలికిరి. పులివెందుల సైనిక్ స్కూల్ - వై.ఎస్.ఆర్. కడప జిల్లా, పులివెందుల.

అరుణాచల్ ప్రదేశ్: నిగ్లోక్ సైనిక్ స్కూల్ - తూర్పు సియాంగ్ జిల్లా, నిగ్లోక్.

అస్సాం: గోల్పారా సైనిక్ స్కూల్ - గోల్పారా జిల్లా.

బీహార్: నలందా సైనిక్ స్కూల్ - నలందా జిల్లా. గోపాల్‌గంజ్ సైనిక్ స్కూల్ - గోపాల్‌గంజ్ జిల్లా.

ఛత్తీస్‌గఢ్: అంబికాపూర్ సైనిక్ స్కూల్ - సుర్గుజా జిల్లా, అంబికాపూర్.

గుజరాత్: బలాచడి సైనిక్ స్కూల్ - జామ్‌నగర్ జిల్లా, బలాచడి.

హర్యానా: కుంజ్‌పురా సైనిక్ స్కూల్ - కుంజ్‌పురా. రేవారి సైనిక్ స్కూల్ - రేవారి జిల్లా.

హిమాచల్ ప్రదేశ్: సుజాన్‌పూర్ తీరా సైనిక్ స్కూల్ - హమీర్‌పూర్ జిల్లా, సుజాన్‌పూర్ తీరా.

జమ్మూ మరియు కాశ్మీర్: నగ్రోటా సైనిక్ స్కూల్ - జమ్మూ జిల్లా, నగ్రోటా.

జార్ఖండ్: తిలైయా సైనిక్ స్కూల్ - కొడెర్మా జిల్లా, తిలైయా.

కర్ణాటక: బీజాపూర్ సైనిక్ స్కూల్ - విజయపుర జిల్లా, బీజాపూర్, కొడగు సైనిక్ స్కూల్ - కొడగు జిల్లా, కుషాలనగర్.

కేరళ: కాజీకోడ్ సైనిక్ స్కూల్ - కోజికోడ్ జిల్లా.

మధ్యప్రదేశ్: రీవా సైనిక్ స్కూల్ - రీవా జిల్లా.

మహారాష్ట్ర: సతారా సైనిక్ స్కూల్ - సతారా జిల్లా, చంద్రపూర్ సైనిక్ స్కూల్ - చంద్రపూర్ జిల్లా.

మణిపూర్: ఇంఫాల్ సైనిక్ స్కూల్ - ఇంఫాల్ జిల్లా.

మిజోరం: చింగ్చిప్ సైనిక్ స్కూల్ - సెర్చిప్ జిల్లా, చింగ్చిప్.

నాగాలాండ్: పుంగ్‌ల్వా సైనిక్ స్కూల్ - పెరెన్ జిల్లా, పుంగ్‌ల్వా.

ఒడిశా: భువనేశ్వర్ సైనిక్ స్కూల్ - ఖోర్ధా జిల్లా. సంబల్‌పూర్ సైనిక్ స్కూల్ - సంబల్‌పూర్ జిల్లా

పంజాబ్: కపుర్తలా సైనిక్ స్కూల్ - కపుర్తలా జిల్లా.

రాజస్థాన్: చిత్తోర్‌గఢ్ సైనిక్ స్కూల్ - చిత్తోర్‌గఢ్ జిల్లా. ఝుంఝును సైనిక్ స్కూల్ - ఝుంఝును జిల్లా.

తమిళనాడు: అమరావతినగర్ సైనిక్ స్కూల్ - తిరుప్పూర్ జిల్లా, అమరావతినగర్.

తెలంగాణ: రుక్మాపూర్ సైనిక్ స్కూల్ - కరీంనగర్ జిల్లా, రుక్మాపూర్.

ఉత్తరాఖండ్: ఘోరాఖల్ సైనిక్ స్కూల్ - నైనిటాల్ జిల్లా, ఘోరాఖల్.

ఉత్తర ప్రదేశ్: లక్నో సైనిక్ స్కూల్ - లక్నో జిల్లా, మొయినాగురి సైనిక్ స్కూల్ - ఝాన్సీ జిల్లా, సైనిక్ స్కూల్, గోరఖ్‌పూర్.

## తెలుగు రాష్ట్రాలలో సైనిక పాఠశాలలు

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో సైనిక స్కూళ్లు రక్షణ రంగంలో కెరీర్ లక్ష్యంగా ఉన్న విద్యార్థులకు విద్య, క్రమశిక్షణ, మరియు శారీరక శిక్షణను అందిస్తాయి. విజయనగరం జిల్లా కొరుకొండ సైనిక్ స్కూల్ ను 1962 జనవరి 18న స్థాపించారు. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లో ఉంది. ఇది ముఖ్యంగా బాలుర కోసం ఏర్పాటు చేశారు. ఇది తెలంగాణ గురుకుల సైనిక పాఠశాల. వీటితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్‌లలో తెలుగు రాష్ట్రాలలో అనేక సైనిక పాఠశాలలు ఉన్నాయి.

## సైనిక్ పాఠశాలల లక్ష్యాలు

సైనిక పాఠశాలల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఉచిత లేదా సబ్సిడీ రేట్లలో నాణ్యమైన విద్య, సైనిక సేవల్లో కెరీర్ అవకాశాలు, సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణాత్మక జీవనశైలి ఇత్యాది అనేక ప్రయోజనాలు ఉన్నాయి. సైనిక పాఠవాల ప్రధాన లక్ష్యం ఏమిటంటే భారత సాయుధ దళాలలో నాయకత్వ పాత్రల్లో రాణించే విద్యార్థులను పెంపొందించడం, శిక్షణ ఇవ్వడం, వారి లక్ష్యాలు సైనిక శిక్షణకు మించి ఉంటాయి. జాతీయ సేవ, బాధ్యత, నైతిక సమగ్రతను, క్రమశిక్షణ కలిగిన, బాగా అభివృద్ధి చెందిన వ్యక్తులను తయారు చేయడం సైనిక్ స్కూల్స్ లక్ష్యం. విద్యావేత్తలు, శారీరక దృఢత్వం, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టడం ద్వారా, సైనిక్ స్కూల్స్ విద్యార్థులు సవాళ్లను అధిగమించేలా వారి కెరీర్‌లలో రాణించగల బలమైన, ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తులుగా ఎదగడానికి సహాయపడతాయి. విద్యార్థులకు కఠినమైన క్రమశిక్షణను పెంపొందించడానికి శిక్షణ ఇస్తారు, ఇది విద్యా విషయాలకు మించి జీవితంలోని ప్రతి అంశానికి విస్తరించి ఉంటుంది. వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా, విద్యార్థులను స్ఫూర్తినిచ్చే సమగ్రతతో నడిపించగల భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతారు. సైనిక్ పాఠశాలల్లో శారీరక శిక్షణ దైనందిన జీవితంలో ఒక అంతర్భాగం. బలమైన, ఆరోగ్యకరమైన శరీరం, మనస్సులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. విద్యార్థులలో విధిగా దేశభక్తిని పెంపొందించడం ద్వారా వారు వివిధ హోదాల్లో దేశానికి సేవ చేయగలిగేలా ప్రోత్సహిస్తారు.

## ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన సైనిక పాఠశాలలు

ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా నాలుగు సైనిక పాఠశాలలను ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు సెక్టార్‌కు కేటాయించారు. బాపట్ల జిల్లా కొల్లూరులో గత 76 సంవత్సరాల నుండి విజయవంతంగా నడుస్తున్న శ్రీరామా రూరల్ గురుకుల విద్యాలయానికి ఈ ఏడాది సైనిక స్కూల్ అనుమతి లభించింది. ఇలా నడుస్తున్న పాఠశాలలో సైనికస్కూల్ ప్రారంభించడాన్ని బ్రౌన్ ఫీల్డ్ స్కూల్ అంటారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరామతి పరిధిలో ప్రారంభించిన తొలి సైనిక పాఠశాల ఇది. ఎన్టీఆర్ జిల్లా కేతనకొండలో నూతనంగా సైనిక పాఠశాలకు అనుమతినిచ్చారు. ఇలా నూతనంగా అనుమతి పొందిన పాఠశాలను గ్రీన్‌ఫీల్డ్ సైనిక పాఠవాల అంటారు. ఇవి కాక తిరుపతిలో వెరిటాస్ సైనిక్ స్కూల్‌ను అత్యాధునిక వసతులతో ప్రారంభించారు. నెల్లూరు సమీపంలో కృష్ణపట్నం పోర్టు ఉద్యోగుల పిల్లలకోసం అదానీ ఇంటర్నేషనల్ సైనిక పాఠశాలను ప్రారంభించారు.

సైనిక స్కూళ్లు భారతదేశంలో యువతకు సైనిక విద్య, సమగ్ర అభివృద్ధిని అందించే ప్రతిష్టాత్మక సంస్థలు. వీటి లక్ష్యం దేశ రక్షణ కోసం సన్నద్ధమైన, క్రమశిక్షణ కలిగిన, నైతిక విలువలతో కూడిన నాయకులను తయారు చేయడం. ఈ స్కూళ్ల నుండి వచ్చిన విద్యార్థులు సైన్యంలోనే కాకుండా, ఇతర రంగాలలో కూడా ఉన్నత స్థానాలలో పనిచేస్తూ దేశానికి సేవ చేస్తున్నారు. సైనిక్ స్కూల్ అంటే భారత సాయుధ దళాలలో పనిచేయడానికి అర్హత కలిగి ఉండేలా క్రమశిక్షణ, నైపుణ్యం, దేశభక్తి గల నాయకులను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న ఒక ప్రముఖ విద్యా సంస్థ అని సంగ్రహించవచ్చు. పిల్లలు బాధ్యతాయుతమైన, సమర్థులైన వ్యక్తులుగా ఎదగాలని కోరుకునే తల్లిదండ్రులకు ఇది ఒక అద్భుతమైన ఎంపికగా మారుతుంది. విద్య, సైనిక శిక్షణకు దాని ఆధునిక విధానంతో వెరిటాస్ సైనిక్ స్కూల్, దక్షిణ భారతదేశంలోని తల్లిదండ్రులకు వారి పిల్లలను ఉన్నత స్థాయి సంస్థలో చేర్పించాలని చూస్తున్నందుకు ఒక గొప్ప ఎంపిక. సైనిక్ స్కూల్ పిల్లలు జీవితంలో విజయం సాధించడానికి, సమాజానికి అర్థవంతంగా సేవలు చేయడానికి అవసరమైన సాధనాలను అందిస్తున్నారనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

**షేక్ అబ్దుల్ హకీం జాని, తెనాలి.**



సూర్య
www.suryaa.com
17.8.2025

# సూర్యుడు సింహరాశిలో ప్రవేశం

## (17.08.2025 నుండి 16.09.2025 వరకు) ద్వాదశ రాశుల వారికి ఫలితములు, పరిహారములు

**మేషరాశి.... (అశ్విని 1 2 3 4,భరణి 1 2 3 4,కృతిక 1వ పాదం) (నామ నక్షత్రములు: చూ, చే ,చొ, లా,లీ, లూ, లే, లో,అ) :**సూర్యుడు భగవానుడు మీ రాశికి ఐదవ ఇంటి అధిపతి. సింహరాశిలోకి రవి సంచారము కూడా మీ ఐదవ ఇంట్లో జరుగుతోంది. సాధారణంగా, ఐదవ ఇంట్లో సూర్యుని సంచారము అనుకూలమైన ఫలితాలను సాధారణం గా తీసుకురా వటము కష్టము. సూర్యుడు ఐదవ ఇంటిలో ఉంటే అది గందరగోళం లేదా మానసిక అశాంతిని లాంటి భావాలను అనుభవించవచ్చు. అయితే, సూర్యుడు తన స్వంత రాశిలో సంచారము చేస్తున్నందున, చాలావరకు తీవ్ర మైన ప్రతికూలతను , ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం తక్కువ. అయినప్పటికీ, రాహువు మరియు కేతువు ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుంటే తగిన జాగ్రత్తలు అవసరం. ముఖ్యంగా సంబంధాల పరంగా, మీ పిల్లలతో సామరస్యాన్ని, మంచి అనురాగాన్ని మెరుగు పరచుకోవడానికి మీరు అదనపు కృషి చేయాల్సి రావచ్చు. విద్యార్థులు ఆశించిన విద్యా ఫలితాలను సాధించడానికి మరింత శ్రమ పడవలసి రావచ్చు. సింహరాశిలో సూర్య భగవానుడు సంచరించే సమయంలో చిన్న ప్రయాణాలు కూడా ఎదురు కావచ్చు. జీర్ణక్రియ సమస్యలు, ముఖ్యంగా ఎసిడిటీ అవకాశం ఉన్నందున, మీ నిత్య జీవితంలో ఆహారపు అలవాట్లను జాగ్రత్తగా గమనించుకోండి. అన్నిటికంటే అతి ముఖ్యంగా మీ భోజన సమయాల్లో టైం మేనేజ్మెంట్ ముఖ్యం. వేళకు ఆహార స్వీకరణ అవసరము.

**వృషభరాశి...(కృతిక 2,3,4,రోహిణి 1 2 3 4,మృగశిర 1 2 పాదాలు) (నామ నక్షత్రములు:ఈ, ఊ, ఎ, ఓ, వా, వీ, వూ, వె, వో) :** సూర్యుడు మీ రాశికి నాల్గవ ఇంటి అధిపతి. సింహరాశిలోకి రవి సంచారము కూడా మీ నాల్గవ ఇంట్లో జరుగుతోంది. చతుర్ధ స్థానములో సూర్యుని సంచారము అంత అనుకూలంగా పరిగణించరు. ఆ దృష్ట్యా తరచుగా మానసిక అశాంతి, గృహ చికాకులు, ఆందోళన మరియు తల్లికి సంబంధించిన సమస్యలతో ఉంటుంది. సూర్యుడు తన సొంత రాశిలో సంచరిస్తున్నందున, మీరు అంత ఎక్కువగా మానసిక బాధను ఎదుర్కొనే అవకాశం లేదు. అయినప్పటికీ, కొన్ని పరిస్థితుల కారణంగా ఒత్తిడి లేదా కొంతవరకు ఉద్రిక్తత ఉండవచ్చు. మీ తల్లికి సంబంధించి ఎటువంటి పెద్ద ఆరోగ్య సమస్యలు ఉండవు, కానీ కొన్ని అపార్థాలు ఏర్పడే ఇబ్బంది ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ ఒకరిపై ఒకరు పరస్పర గౌరవం మరియు అపార్థాలు లేని సంభాషణను కొనసాగించడం అవసరం. మీకు ముందుగా ఆరోగ్య సంబంధిత సమస్యలు ఉంటే, సింహరాశిలో ఈ సూర్య భగవానుడు సంచార సమయంలో అదనపు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.గృహ వివాదాలను నివారించే ప్రయత్నాలు విజయవంతమయ్యే పరిస్థితులు. మీరు క్రమశిక్షణతో కృషి చేస్తే ఆస్తి, స్థిరాస్తికి సంబంధించిన విషయాలు అనుకూలంగా ముందుకు సాగుతాయి.

**మిధున రాశి...(మృగశిర 3 4,ఆరుద్ర 1 2 3 4,పునర్వసు 1,2,3 పాదాలు) (నామ నక్షత్రములు: కా, కి, కూ, ఖం , జ్ఞ, చ్ఛ, కే, కో, హ, హి) :** సూర్య భగవానుడు మీ రాశికి మూడవ ఇంటిని పాలిస్తున్నాడు .మూడవ ఇంట్లో సూర్యుని సంచారాన్ని చాలా అనుకూలంగా భావిస్తారు మరియు సూర్యుడు దాని స్వంత రాశి లో ఉండటం వలన, అనుకూల ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయి. రాహు, కేతువు ప్రభావం సింహరాశిలో కొంతవరకు స్వల్ప ఇబ్బందులను కలిగించవచ్చు, అయినప్పటికీ ఈ సూర్య సంచారము మీరు చాలా మంచి ఫలితాలను ఇస్తుంది.మీరు ప్రయాణాము నుండి లాభం పొందగలరు. ట్రాన్స్ఫర్లు,మార్పు కోసం ప్రయత్నిస్తున్న వారు కూడా ఈ కాలంలో విజయం లభిస్తుంది. ఆరోగ్యం చాలావరకు బాగానే ఉంటుంది మరియు ప్రభుత్వం, అధికారం లేదా పరిపాలనకు సంబంధించిన విషయాలు కూడా అనుకూలం,మీ ఆత్మ విశ్వాసం బలంగా ఉంటుంది, ఇది జీవితంలోని వివిధ అంశాలలో ఆశించిన ఫలితాలను సాధించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. మీ పోటీదారుల కంటే ముందు ఉంటారు మరియు ఈ కాలం హోదా మరియు గుర్తింపు గౌరవం పొందేందుకు అన్ని విధాల అవకాశము ఉన్న సమయం.

**కర్కాటక రాశి...(పునర్వసు 4, పుష్యమి 1 2 3 4, ఆశ్లేష 1 2 3 4 పాదాలు) (నామ నక్షత్రములు: హి, హూ, హే, హో, డా, డీ ,డూ, డే, డో) :** సూర్య భగవానుడు మీ రాశికి రెండవ ఇంటిని పాలిస్తాడు.ఈ సంచార సమయంలో, సూర్యుడు రెండవ ఇంట్లోకి, స్వంత రాశి అయిన సింహంలోకి ప్రయాణం. సాధారణంగా, రెండవ ఇంట్లో సూర్యుని సంచారము అనుకూలం తక్కువ. నోరు, కళ్ళకు సంబంధించిన ఇబ్బందులను మరియు చిన్న కుటుంబ వివాదాలకు కూడా కారణమవుతుంది. ఈ ప్రభావాలు తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి, మీ కంటికి పంటికి సంబంధించిన ఇబ్బందులు అనిపించవచ్చు, కానీ సూర్యుడు తన సొంత రాశిలో ఉన్నందున, అది ఎటువంటి తీవ్రమైన హాని కలిగించదు. ఈ సూర్య సంచారము కుటుంబ సభ్యులలో చిన్న ఈగో ప్రాబ్లమ్స్ (అహంకార ఘర్షణలు) వచ్చినప్పటికీ, అవి పెద్ద ఘర్షణలుగా మారవు. పరస్పర గౌరవం అలాగే ఉంటుంది మరియు అపార్థములను నివారించవచ్చు. అయినప్పటికీ, మీరు మీ అహాన్ని(ఈగో) కొంత వరకు అదుపులో ఉంచుకోవడం మంచిది. మీ కుటుంబంలో వ్యక్తులు మీ నాయకత్వంలోమీ సలహాను వింటే, మీరు వారిని కుటుంబ విషయాలలో సామరస్యం వైపు నడిపించడంలో సహాయపడగలరు.ఆర్థిక ప్రణాళిక అవసరం, దానితోనే ఆర్థిక నష్టాలను నివారించగలరు మరియు సంతృప్తికరమైన ఫలితాలను సాధించగలరు.

**సింహరాశి...(మఖ 1 2 3 4, పుబ్బ 1 2 3 4, ఉత్తర 1వ పాదం) (నామ నక్షత్రములు: మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే) :** మీ రాశి అధిపతి సూర్యుడు, ప్రస్తుతం, సింహరాశి ద్వారానే సంచరిస్తున్నాడు, మొదటి ఇంటి ద్వారా సూర్యుని సంచారం అంత అనుకూలంగా పరిగణించరు. ముఖ్యంగా రాహు కేతువు మొదటి ఇంటిని కూడా ప్రభావితం చేస్తుంది. సూర్యుడు తన సొంత రాశిలో సంచరిస్తున్నందున, ఆరోగ్యము మీద ప్రతికూల ప్రభావాలు అంత తీవ్రట తక్కువ. సూర్యుడు అగ్ని గ్రహం కాబట్టి, ఎసిడిటీ లేదా జీర్ణ సమస్యలు వంటివి,మీరు గతంలో హైపర్యాసిడిటీ వంటి సమస్యలను ఎదుర్కొన్నట్లయితే, ఈ సింహరాశి సూర్య సంచార సమయంలో సరైన ఆహారం మరియు తినే షెడ్యూల్‌ను అనుసరించడం చాలా ముఖ్యం. మీరు ఏమి మరియు ఎప్పుడు తింటారనే దానిపై శ్రద్ధ వహించడం వల్ల కడుపు సంబంధిత సమస్యలను అధిగమించొచ్చు. ఈ సమయము పనిలో అడ్డంకులను కలిగించే అవకాశాలు ఉన్నప్పటికీ, మీరు క్రమశిక్షణ మరియు సమయపాలన పాటిస్తే, మీరు ఇప్పటికీ విజయం సాధించవచ్చు మరియు ఆలస్యాన్ని అధిగమించవచ్చు. అదనంగా, మీరు ప్రశాంతంగా ఉండటానికి ప్రయత్నిస్తే, బంధువులు మరియు మీ చుట్టూ ఉన్న ఇతరులతో మీ సంబంధాలు ముందుకు సాగుతాయి. కొంచెం జాగ్రత్తగా మరియు సరైన ఆలోచనలతో ఉంటే, మీరు ఇబ్బందులను నివారించడమే కాకుండా పురోగతిని కూడా అనుకూల విధానంలో సాధించ గలరు.

**కన్యా రాశి...(ఉత్తరఫల్గుణి 2 3 4,హస్త 4,చిత్త 1 2 పాదాలు) (నామ నక్షత్రములు: టో,పా,పి,పూ,షం,ణా,పే,పో)**
మీ జన్మరాశికి సూర్యుడు పన్నెండవ ఇంటికి అధిపతి, మరియు ఈ కాలంలో, సూర్యుడు పన్నెండవ ఇంటి నుండి సంచారం.సాధారణంగా, పన్నెండవ ఇంట్లో సూర్యుని సంచారము అంత అనుకూలత తక్కువ., కాబట్టి జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఈ సంచారము అనవసరమైన ప్రయాణాలకు దారితీయవచ్చు. అవసరమైతేనే ప్రయాణం చేయడానికి ప్రయత్నం చేయండి. విదేశీ ప్రయాణం లేదా విదేశీ సంబంధాలకు సంబంధించిన విషయాలు ఈ కాలంలో మంచి ఫలితాలను తీసుకురావచ్చు.ఉపయోగం లేని పనులకు శక్తిని, ఆరోగ్యాన్ని వృధా చేయకుండా, ముఖ్యము అనుకున్న మీ కీలక బాధ్యతలకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. అప్పుడే మీ ముఖ్యమైన పని విజయవంతంగా పూర్తవుతుంది. ఈ కాలంలో ఖర్చులు అధికం, కాబట్టి మీ ఖర్చును నియంత్రించుకోవడం చాలా అవసరం. ప్రభుత్వంతో లేదా అధికారంలో ఉన్న వ్యక్తులతో ఎలాంటి సంఘర్షణకు దూరంగా ఉండండి, ఎందుకంటే ఇది ఇబ్బంది పెడుతుంది. బదులుగా, అన్ని అధికారిక విషయాలలో నిజాయితీగా, మీరు పారదర్శకత మరియు సమగ్రతను కూడా కొనసాగించాలి. ఆరోగ్య విషయంలో, మీ కళ్ళు లేదా పాదాలకు సంబంధించి అప్రమత్తంగా ఉండటం మరియు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిది.

**తులా రాశి...(చిత్త 3 4,స్వాతి 1 2 3 4, విశాఖ 1 2 3 పాదాలు) (నామ నక్షత్రములు: రా, రి, రూ, రె, రో, తా, తీ, తూ, తే) :** మీ రాశికి పదకొండవ ఇంటిఅధిపతి సూర్యుడు, తన సొంత రాశి అయిన సింహంలో పదకొండవ ఇంట్లోకి సంచారం చేయడం జరుగుతుంది. ఇది చాలా అనుకూలమైన స్థానంగా పరిగణించబడుతుంది. సూర్యుడు పదకొండవ ఇంటిని తన సొంత రాశిలో సంచరించినప్పుడు, అది అద్భుతమైన ఫలితాలను తెస్తుంది. సూర్యుడు అనేక విధాలుగ లాభాలను తెస్తాడు, ముఖ్యంగా ఆర్థిక విషయాలలోఆదాయంలో పెరుగుదల మరియు వ్యాపారం లేదా వాణిజ్యంలో వారు లాభాలు ప్రయోజనం సాధిస్తారు. ఈ సంచారము మీ హోదా మరియు పేరు ప్రఖ్యాతలు పెంచడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ కంపెనీ విధానాలకు అనుగుణంగా ఇతర రకాల గుర్తింపులు, మీ తండ్రి లాంటి వ్యక్తుల నుండి మీరు లాభాలు లేదా మద్దతు పొందవచ్చు మరియు ఈ సింహరాశిలో సూర్య సంచార సమయంలో వారి సహాయం విలువైనదిగా నిరూపించబడవచ్చు. మీ ఆరోగ్యం స్థిరంగా ఉండే అవకాశం ఉంది, ఇది జీవితంలోని అనేక రంగాలలో అనుకూల ఫలితాలను సాధించడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. పెద్దల ఆశీస్సులు సలహా సహకారాలతో ముందుకు దూసుకుపోతారు.

**వృశ్చిక రాశి...(విశాఖ 4,అనురాధ 1 2 3 4, జేష్ఠ 1 2 3 పాదాలు) (నామ నక్షత్రములు: తో, నా, నీ, నూ, నె, నో, యా, యీ, యు) :** మీ పదవ ఇంటికి సూర్యుడు అధిపతి, మరియు ఈ సంచార సమయంలో, సూర్య భగవానుడు పదవ ఇంట్లో ప్రవేశం. ఈ స్థానం చాలా శుభ ప్రదమైనదిగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, సూర్యుడు దాని స్వంత రాశి అయిన సింహరాశిలో ఉండటం వలన, ఇది అద్భుతమైన ఫలితాలను తెస్తుంది, ముఖ్యంగా అధికారం, ప్రభుత్వం మరియు వృత్తికి సంబంధించిన విషయాలలో. మీ వృత్తి జీవితంలో గుర్తింపు, పదోన్నతులు లేదా మీ కార్యాలయంలో గౌరవం పెరగడం వంటి పరిణామాలను, సింహరాశిలో ఈ సూర్య సంచారము మీ తండ్రి లేదా తండ్రి లాంటి గురువులకు సంబంధించిన విషయాలలో కూడా అనుకూలమైన ఫలితాలను తీసుకురావచ్చు. జీవితంలోని వివిధ అంశాలలో విజయం, హోదా మరియు గౌరవం పొందే బలమైన అవకాశాలు ఉన్నాయి.అలాగే, వృత్తిపరమైన వృద్ధిపై దృష్టి, అదేవిధంగా కుటుంబ బాధ్యతలను విస్మరించవద్దు. మీ కెరీర్ గణనీయమైన పురోగతి సాధించడంలో మీకు సహాయపడుతుంది. అయితే, రాహు కేతువు ప్రభావం కారణంగా, మీ పరువును ఇబ్బందుల్లో పడేసే పరిస్థితుల పట్ల మీరు జాగ్రత్తగా ఉండాలి. మీ ఇమేజ్‌ను జాగ్రత్త,అనవసరమైన వివాదాలను దూరంగా ఉంచండి.

**ధను రాశి...(మూల 1 2 3 4,పూర్వాషాఢ 1 2 3 4,ఉత్తరాషాఢ 1వ పాదం) (నామ నక్షత్రములు: యే, యో, భా,భీ, భూ, ధ, ఫ, డా, భే) :** మీ రాశికి తొమ్మిదవ ఇంటికి అధిపతి అయిన సూర్యుడు ఇప్పుడు తొమ్మిదవ ఇంటికి సంచారము చేస్తున్నాడు. తొమ్మిదవ ఇంట్లో సూర్యుని సంచారము మిశ్రమ ఫలితాలను, అనుకూలత మరియు అదృష్టానికి కొంత అంతరాయం కలిగిస్తున్ది. అయితే, మీ జాతకంలో సూర్యుడు ఈ ఇంటికిఅధిపతి కాబట్టి, అది అదృ ష్టాన్ని కోల్పోయే అవకాశం ఉండదు. ఇది మీ డెస్టినీకి దాని స్వంత మార్గంలో సపోర్ట్ చేస్తుంది. సింహరాశిలో ఈ సూర్య సంచారము నుండి ఎక్కువ ప్రయోజనం ఆశిస్తే మీ ప్రయత్నాలు పెంచుకోవడం చాలా ముఖ్యం – మీరు ఎంత ఎక్కువ పని చేస్తే, ఫలితాలు అంత అనుకూలంగా ఉంటాయి. మీ పనిలో లేదా వ్యక్తిగత ప్రయత్నాలలో కొన్ని అడ్డంకులు ఉండవచ్చు, కానీ ఈ ఇబ్బందులను అధిగమించిన తర్వాత విజయం సాధ్యమవుతుంది. అలాగే, మీరు పరిపాలనా లేదా చట్టపరమైన విషయాలలో చిన్న సమస్యలను ఎదుర్కోవచ్చు, కాబట్టి ఏవైనా అడ్డంకులను తగ్గించడానికి జాగ్రత్తగా ముందుకు సాగడం, అధికారులను గౌరవించడం స్నేహ సంబంధాలతో వ్యవహరించడం మంచిది. రాహు కేతువు ప్రభావంకారణంగా, మీ తోబుట్టువులు పొరుగువారితో మంచి సంబంధాలను కొనసాగించడం మంచిది.

**మకర రాశి...(ఉత్తరాషాఢ 2 3 4, శ్రవణం 1 2 3 4, ధనిష్ఠ 1 2 పాదాలు) (నామ నక్షత్రములు: భ,జా,జి,ఖీ,ఖు, ఖే,ఖో,గా,గి) :** మీ రాశి నుండి ఎనిమిదవ ఇంటికి సూర్యుడు అధిపతి, మరియు ప్రస్తుతం, ఎనిమిదవ ఇంటి నుండే సంచరిస్తున్నాడు. ఈ సంచారాన్ని సాధారణంగా అనుకూలత తక్కువ. మీరు మీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా, మీకు ఇంతకుముందు కళ్ళు లేదా నోటికి సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే, మీరు ఇప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. సకాలంలో వైద్య సంరక్షణ సరైన మందులు అవసరం. ప్రభుత్వ లేదా ఉన్నత అధికారులకు సంబంధించిన విషయాలలో ఎటువంటి ఆటంకాలు కలిగించకుండా ఉండండి. ఈ సంచార సమయంలో మీకు ఈ అధికారులలో కొంతమందితో స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ, వారితో పూర్తి గౌరవం మరియు సరిహద్దులను కొనసాగించడం చాలా ముఖ్యం. ఆర్థిక పరంగారిస్కులు తీసుకోకుండా ఉండండి. ఈ కాలంలో మీ శ్రేయస్సును కాపాడుకోవడానికి క్రమశిక్షణతో కూడిన మరియు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం అనగా ఆహార స్వీకరణ, సమయపాలన చాలా అవసరం.

**కుంభ రాశి...(ధనిష్ట 3 4, శతభిషం 1 2 3 4, పూర్వాభాద్ర 1 2 3 పాదాలు) (నామ నక్షత్రములు: గూ, గే, గో, సా, సి, సు, సే, సో, దా) :** మీ రాశికి సప్తమాధిపతి అయిన సూర్య భగవానుడు, సప్తమ స్థాన సంచారము. సాధారణం గా, ఏడవ ఇంట్లో సూర్యుని సంచారము అనుకూలమైన ఫలితాలను ఇవ్వడం కష్టం. ఏడవ ఇంట్లో ఉన్న సూర్యుడు భాగస్వామ్యుల మధ్య, భార్యాభర్తల మధ్య కొన్ని ఇబ్బందులను సృష్టించగలడు. వివాహితులు వైవాహిక సంబంధంపై చాలా శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. వీలైనంత వరకు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి. వ్యాపారంలో లేదా భాగస్వామ్యాలలో ఎటువంటి రిస్క్ తీసుకోకండి మరియు ఇతరులకు అహంకారంగా అనిపించే స్వరంలో మాట్లాడకుండా ఉండండి. రాహు కేతువు ప్రభావం అప్పుడప్పుడు అపార్థాలను తెచ్చిన, వాదనలను నివారించడానికి ప్రయత్నించండి. అందువల్ల, మీ వైవాహిక జీవితాన్ని తేలికగా తీసుకోకండి – శాంతి కోసం కృషి చేయండి మరియు అనుకూలత కొనసాగించడానికి స్థిరమైన ప్రయత్నాలు క్రమశిక్షణతో కొనసాగించండి.అలాగే, మీ ఆరోగ్యానికి శ్రద్ధ అవసరం, కాబట్టి మీ శారీరక, మానసిక శ్రేయస్సును జాగ్రత్తగా చూసుకోండి. సూర్యుడు స్వంత రాశిలో ఉండటం వల్ల ఈ సంచారము యొక్క ప్రతికూల ప్రభావములు తగ్గచ్చు.

**మీన రాశి...(పూర్వాభాద్ర 4,ఉత్తరాభాద్ర 1 2 3 4,రేవతి 1 2 3 4 పాదాలు)(నామ నక్షత్రములు: దీ , దు, ఇం, ఝ, ధా, దే, దో, చా, చి) :** మీ రాశికి షష్టాధిపతి సూర్యుడు ఈ సంచార సమయంలో, సూర్యుడు సింహరాశిలో మీ ఆరవ ఇంట్లోకి ప్రవేశిస్తాడు. ఆరవ ఇంట్లో సూర్యుని సంచారాన్ని సాధారణంగా అనుకూలంగా భావిస్తారు, ముఖ్యం గా సూర్యుడు తన సొంత రాశిలో ఉన్నప్పుడు, సానుకూల ఫలితాలను మరింత పెంచుతుంది. సింహరాశిలో ఈ సూర్య సంచారము అనారోగ్యాలను అధిగమిస్తుంది , మీ మొత్తం ఆరోగ్యం అనుకూలం. అయితే, రాహుకేతువు ప్రభావం కారణంగా, మీ శ్రేయస్సు గురించి అప్రమత్తంగా ఉండటం ముఖ్యం. మీరు మంచి ఆరోగ్యాన్ని కాపాడు కోవడమే కాకుండా, మునుపటి ఏవైనా ఆరోగ్య సమస్యలు కూడా గణనీయమైన మెరుగుదలను చూపించడం, రోగ నిరోధక శక్తి పెరగడం గమనించవచ్చు.ఈ సంచారము శత్రువులను పోటీదారులను అధిగమించడంలో, విజయం సాధించటం కూడా చాలా సహాయకారిగా ఉంటుంది. మీరు మీ ప్రత్యర్థులను అధిగమిస్తారు మరియు పోటీ పరిస్థితులలో పైచేయి.అదనంగా, ఈ సమయంలో ప్రభుత్వం మరియు పరిపాలనా రంగాల నుండి మద్దతు కూడా మీకు అందుబాటులో ఉండవచ్చు. మొత్తంమీద, ఈ సూర్య సంచారము బలమైన అనుకూలతను వాగ్దానం చేస్తుంది. అయితే, పాప గ్రహాల నుండి అప్పుడప్పుడు ప్రతికూల ప్రభావాల కారణంగా, సూర్యుని ప్రభావం పూర్తిగా సానుకూలంగా ఉండకపోవచ్చు.కొంచెం జాగ్రత్త మరియు తెలివిగా వ్యవహరించి మీరు అద్భుతమైన ఫలితాలను పొందగలరు.

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**




కేవలం తమిళ్ ఫిలిమ్ ఇండస్ట్రీ మాత్రమే కాకుండా, సౌత్ సినిమా ఇండస్ట్రీ అంతా కూడా ఎప్పుడొస్తుందా అని ఎదురుచూసిన సినిమా కూలీ. ఈ సినిమాలో రజనీకాంత్ తో పాటు చాలామంది స్టార్ హీరోలో నటించారు. నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ వంటి స్టార్స్ నటించడంతో ఈ ప్రాజెక్టు మీద క్యూరియాసిటీ విపరీతంగా పెరిగింది. ఇక నేడు ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ సినిమా ఏ మేరకు ఆకట్టుకుందో ఇప్పుడు చూద్దాం.

**కథ :**

ఒక మ్యాన్షన్ హౌస్ నడిపిస్తూ ఉంటాడు దేవా . దేవా తో పాటు కొంతమంది మనుషులు ఉంటారు. అయితే సడన్ గా దేవా స్నేహితుడు చనిపోయిన వార్తను వింటాడు. అయితే ఆ చనిపోయిన స్నేహితుడు హార్ట్ ఎటాక్ తో కాకుండా, ఎవరు కొట్టడం వల్లనే చనిపోయాడు అని విషయాన్ని కనుక్కుంటాడు. అయితే అక్కడ నుంచి ఏం జరిగింది అని ఎంక్వైరీ చేయడంతో కథ మొదలవుతుంది. తన స్నేహితుడు చావు గురించి తెలుసుకునే ప్రాసెస్ లో దేవా ఒక హార్బర్ కు వెళ్లాల్సి వస్తుంది. అక్కడికి వెళ్లిన తర్వాత దేవా ఎటువంటి పరిస్థితులు చూశాడు.? ఆ హార్బర్ ఇటువంటి ఇల్లీగల్ ఆక్టివిటీస్ జరుగుతున్నాయి. ? మ్యాన్షన్ హౌస్ ను నడపకు ముందు దేవా ఏం చేసేవాడు.? సైమన్, దయాల్, తో దేవా సంబంధం ఏమిటి.? ఇంతకు కథలో ప్రీతి ఎవరు.? స్నేహితుడును చంపిన వాడిని వెతుక్కుని వెళ్లే ప్రాసెస్ లో అసలు దేవా ఏం తెలుసుకున్నాడు.? ఇటువంటి అంశాలు చూడాలంటే సినిమా చూడాల్సిందే.

**విశ్లేషణ :**

ఒక సినిమాలో చాలామంది స్టార్ కాస్ట్ ఉన్నప్పుడు వాళ్లను డీల్ చేసే విధానం కూడా తెలియాలి. దీనిలో లోకేష్ కనకరాజ్ ఎక్స్పర్ట్ అని విక్రమ్ సినిమాతో మన అందరికీ అర్థమైంది. అయితే ఈ సినిమా విషయంలో కూడా స్టార్స్ ను డీల్ చేయడంలో ఎటువంటి ఫెయిల్యూర్ జరగలేదు. ఫస్ట్ ఆఫ్ లో కనిపించే ముగ్గురు స్టార్ హీరోలకు పర్ఫెక్ట్ డ్యూరేషన్, పర్ఫెక్ట్ ఇంపార్టెంట్ ఉంటుంది.

అలానే సెకండ్ హాఫ్ లో కూడా మంచి సర్ప్రైజెస్ ప్లాన్ చేశాడు లోకేష్. ముఖ్యంగా ఉపేంద్రను డీల్ చేసిన విధానం, అలానే అమీర్ ఖాన్ చూపించిన విధానం ఇవి అద్భుతంగా వర్కౌట్ అయ్యాయి. రజనీకాంత్ లో ఏ అంశాలు ఇష్టపడతారో వాటిని అక్కడక్కడ ప్రజెంట్ చేస్తూ వెళ్ళాడు దర్శకుడు. ముఖ్యంగా కథకే ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చాడు అని సినిమా చూస్తే అర్థమవుతుంది.

రజినీకాంత్ నటన గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. రజనీకాంత్ అంటే స్లో మోషన్, ఎలివేషన్ అని చెబుతూ ఉంటారు. కానీ ఈ సినిమాలో అంతకుమించి రజనీకాంత్ నటన ఆకట్టుకుంది. శృతిహాసన్ అద్భుతంగా నటించింది. ముఖ్యంగా నాగర్జున గురించి చెప్పుకోవాలి. పేరుకు విలన్ రోల్ చేసినా కూడా చాలా ఫ్రెష్ గా అనిపిస్తుంది. ఎక్కడ కూడా సినిమాలో నాగార్జున మీద కోపం రాదు. ఇంత స్టైలిష్ గా క్యారెక్టర్ డిజైన్ చేశాడు లోకేష్. సౌబిన్ ఈ సినిమాలో ఒక ఫుల్ లెన్త్ రోల్ చేశాడు. అసలైన విలనిజాన్ని పండించాడు. ఉపేంద్ర కనిపించేది కొద్దిసేపు అయినా కూడా ఇంపాక్ట్ ఉంటుంది. అలానే అమీర్ ఖాన్ ను రోలెక్స్ మాదిరిగా చివర్లో చూపించి పర్ఫెక్ట్ ఎండింగ్ ఇచ్చాడు దర్శకుడు.

ముఖ్యంగా ఈ సినిమాను నిలబెట్టింది మాత్రం అనిరుద్. రజనీకాంత్ సీన్స్ వర్కౌట్ అవ్వడానికి ముఖ్యమైన కారణం అనిరుద్. పాటలు అద్భుతంగా ఉండటమే కాకుండా, సీన్స్ కి బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అదరగొట్టాడు. అనిరుద్ మ్యూజిక్ తో సినిమా ఇంకో లెవెల్ కి వెళ్ళిపోయింది.

గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ అద్భుతం. ప్రతి ఫ్రేమ్ చాలా నీట్ గా ఉంది. కొన్ని సీన్స్ లో లైటింగ్ అదిరిపోయింది. సినిమా ఇంత అందంగా రావడానికి గిరీష్ గంగాధర్ సినిమాగ్రఫీ మంచి ప్లస్ అయింది.

అయితే దర్శకుడు లోకేష్ మంచి కథను రాసుకున్నాడు. అని చూపించే విధానంలో కొద్దిగా తడబడ్డాడు అని చెప్పాలి. లోకేష్ కథను నాన్ లీనియర్ స్క్రీన్ ప్లే లో చెబుతాడు. అయితే ఈ సినిమాలో కూడా అదే ప్రయత్నాన్ని చేశాడు. అద్భుతమైన సీన్స్ అక్కడక్కడ వర్కౌట్ అయినా కూడా మధ్యలో కొన్ని సీన్స్ డల్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. దీన్ని ఇంకా లోకేష్ చాలా బాగా చెప్పగలడు అని ఆలోచన అయితే తప్పకుండా వస్తుంది.

విక్రమ్ సినిమాను నాన్ లీనియర్ స్క్రీన్ ప్లే లో చెప్పినా కూడా అది పర్ఫెక్ట్ గా సెట్ అయింది. ఈ సినిమా విషయానికొస్తే అది కొద్దిగా మిస్ అయింది అని చెప్పాలి. కొన్ని సీన్స్ ను ఇంకా ట్రిమ్ చేసే అవకాశం ఉంది. ఫిలోమన్ రాజ్ ఎడిటింగ్ విషయంలో జాగ్రత్త తీసుకుని ఉంటే సినిమా ఇంకా ప్లస్ అయ్యేది. రజినీకాంత్ ఎలివేషన్ పక్కనపెట్టి ఎమోషన్ గట్టిగా పట్టుకుని ప్రయత్నం చేశాడు. కొన్ని ఎలివేషన్స్ సీన్స్ మాత్రం బాగానే వర్క్ అవుట్ అయ్యాయి.

**ప్లస్ పాయింట్స్ :** స్టోరీ, డైరెక్షన్ క్యారెక్టరైజేషన్స్ అనిరుద్ మ్యూజిక్ గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ**మైనస్ పాయింట్స్ :** కొన్ని ల్యాగ్ సీన్స్ ఎడిటింగ్

**మొత్తంగా :** ఓపికతో కూర్చుంటే కూలీ కొంత వరకు న్యాయం చేసినట్లే




ఎన్టీఆర్ బాలీవుడ్లో చేసిన స్ట్రైట్ మూవీ 'వార్ 2' భారీ అంచనాల నడుమ ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ప్రేక్షకులను ఈ సినిమా ఎంత వరకు మెప్పించింది? అనే విషయాన్ని ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :

**కథ :**

కబీర్(హృతిక్ రోషన్) రా కి దూరమయ్యి చీకటిలోకి వెళ్ళిపోయి టెర్రరిస్ట్ గ్రూప్ తో సత్సంబందాలు మెయింటైన్ చేస్తూ ఉంటాడు. అతని లక్ష్యం వివిధ దేశాలకి చెందిన టెర్రరిస్ట్ గ్రూప్..లను సిండికేట్ గా ఫామ్ చేసుకుని ఆడిస్తున్న కలిని అంతం చేయడం. ఈ ప్రాసెస్ లో కబీర్ తన గురువు సునీల్ లూత్రా (అశుతోష్ రానా) ని చంపాల్సి వస్తుంది. దీంతో రా మొత్తం కబీర్ ను అంతం చేయాలని చూస్తుంటుంది. ఇలా ఓ దేశ ద్రోహి అనే ముద్ర మోయాల్సి వస్తుంది. ఈ క్రమంలో అతన్ని పట్టుకోవడానికి రా(%=ూఔ%) సంస్థ మేజర్ విక్రమ్(ఎన్టీఆర్) ని అలాగే కబీర్ లవర్, సునీల్ లూత్రా కూతురు అయిన కావ్య(కియారా అద్వానీ)ని నియమిస్తుంది. అయితే ఒకానొక అండర్ కవర్ ఆపరేషన్ లో ఓ రాజకీయ నాయకుడి ఫ్యామిలీని కలి సంస్థ చంపాలని చూస్తుంది. ఆ బాధ్యతని కబీర్ కి అప్పగిస్తుంది.

అయితే ఈ ఘోరాన్ని ఆపడానికి విక్రమ్ సాయం కోరతాడు కబీర్. అయితే రక్షణ కల్పించాల్సిన విక్రమ్ ఆ రాజకీయ నాయకుడి కుటుంబాన్ని అంతం చేసి.. కబీర్ ని ఇరికిస్తాడు. విక్రమ్.. కబీర్ ని ఎందుకు టార్గెట్ చేశాడు? విక్రమ్ ఎవరు? కబీర్ వల్ల విక్రమ్ కి జరిగిన అన్యాయం ఏంటి? ఈ ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా.

**విశ్లేషణ :**

స్పై సినిమాలను ఇష్టపడే జనాలు ఎక్కువగానే ఉన్నారు. ముఖ్యంగా బాలీవుడ్లో యష్ రాజ్ ఫిలిమ్స్ సంస్థ నిర్మించే స్పై సినిమాలకి అక్కడ సెపరేట్ ఫాలోయింగ్ ఉంది. 'పఠాన్' 'ఏక్ ద టైగర్' 'వార్' వంటి సినిమాలు %=ఖీ% స్పై యూనివర్స్ లో భాగంగా వచ్చినవే. ఇందులో 'పఠాన్' 'వార్' సినిమాలు మంచి విజయాలు అందుకున్నాయి. %=ఖీ% అధినేత ఆదిత్య చోప్రాకి బోలెడన్ని లాభాలు తెచ్చిపెట్టాయి. అయితే ఈసారి %=ఖీ% స్పై యూనివర్స్ ను సౌత్ లో కూడా ఎక్స్టెన్షన్ చేయాలనే ఆలోచనకి వచ్చి 'వార్ 2' లో ఎన్టీఆర్ ని భాగం చేశారు ఆదిత్య చోప్రా. ఎన్టీఆర్ కి కూడా నార్త్ మార్కెట్ పై పట్టు కావాలి. అందుకే 'వార్ 2' చేశాడు.

ఎన్టీఆర్ చేసిన పాత్ర.. దానికి పెట్టిన బ్యాక్ స్టోరీ తప్ప.. మిగతా సినిమా అంతా రెగ్యులర్ స్పై సినిమాల్లానే సాగుతుంది. ఫస్ట్ హాఫ్ లో మెయిన్ ప్లాట్ లోకి వెళ్లే సరికే చాలా ల్యాగ్ అనే ఫీలింగ్ కలిగిస్తుంది. కానీ ఇంటర్వెల్ వద్ద ఎన్టీఆర్ పాత్రకి ఇచ్చిన ట్విస్ట్ సెకండాఫ్ పై హోప్స్ ఇస్తుంది. అంతే తప్ప ఎక్సయిట్ చేయదు. ఆ ట్విస్ట్ కూడా చాలా మంది గెస్ చేసేలానే ఉంటుంది. ఇక సెకండాఫ్ లో వచ్చే ఎన్టీఆర్ బ్యాక్ స్టోరీ మినహాయిస్తే.. మిగిలినదంతా రొటీన్ గానే అనిపిస్తుంది.

యాక్షన్ సీక్వెన్స్ లు ఓకే. కానీ తెలుగు ప్రేక్షకులకి అవే కథకి అడ్డుపడుతున్నాయి అనిపిస్తుంది. ఓ దశలో కథ తక్కువ.. యాక్షన్ ఎక్కువ అనే ఫీలింగ్ కలిగిస్తాయి. పాటలు కూడా ఎక్కువ. విజువల్ గా బాగా పిక్చరైజ్ చేసినా..చూడాలనే ఆసక్తి కలిగించవు. క్లైమాక్స్ కూడా రెగ్యులర్. అయాన్ ముఖర్జీ దర్శకత్వ ప్రతిభ ఏమీ కనిపించదు. ఎవరు డైరెక్ట్ చేసినా ఇలాగే ఉంటుంది కదా అనిపిస్తుంది.

**నటీనటుల విషయానికి వస్తే..**

హృతిక్ రోషన్ ఎప్పటిలానే తన మార్క్ పెర్ఫార్మన్స్ తో మెప్పించాడు. ఎన్టీఆర్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యాడు అంతే. అతని లుక్స్ కానీ, పెర్ఫార్మన్స్ కానీ.. తెలుగు ప్రేక్షకులకు 'జై లవ కుశ' 'టెంపర్' స్టైల్లోనే అనిపిస్తాయి. కియారా అద్వానీ నటిగా మెప్పించింది ఏమీ లేదు.యాక్షన్ సీక్వెన్స్ లో కొత్తగా ట్రై చేసింది అనుకోవాలి. కానీ ఎక్కువగా డూప్ షాట్స్ వాడారు అని ఇట్టే పసిగట్టేసేలానే అవి ఉంటాయి. అశుతోష్ రానా, అనిల్ కపూర్..ల పాత్రలు సినిమాకి ఆయ-ువుపట్టుగా నిలుస్తాయి.

**ప్లస్ పాయింట్స్ :** ఫస్ట్ హాఫ్ యాక్షన్ ఎపిసోడ్స్ ఎన్టీఆర్ హృతిక్ రోషన్

**మైనస్ పాయింట్స్ :** ఎమోషనల్ కనెక్టివిటీ లేకపోవడం ప్రెడిక్టబుల్ సీన్స్ మ్యూజిక్

**మొత్తంగా..** ఈ 'వార్ 2' లో వార్ ఎపిసోడ్స్ తప్ప పెద్దగా ఎక్సయిట్ చేసే ఎలిమెంట్ ఏమీ ఉండదు. ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వంటి స్టార్ హీరోల బాక్సాఫీస్ స్టామినా మాత్రమే ఈ సినిమాని కమర్షియల్ గా గట్టెక్కించాలి. అంతేతప్ప నిర్మాత నాగవంశీ చెప్పిన మెరుపులు ఏమీ ఈ సినిమాలో లేవు.




2012లో ఢిల్లీలో ఇజ్రాయెల్ దౌత్యవేత్తలపై జరిగిన బాంబు దాడి నుండి ప్రేరణ పొందిన ఒక గ్లోబల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ సినిమా తెరకెక్కింది. జాన్ అబ్రహం డీసీపీ రాజీవ్ కుమార్గా నటించిన ఈ చిత్రంలో తెలంగాణ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే గ్రామీణ నేపథ్యాలు, రాజకీయ డ్రామా, యాక్షన్ ఉన్నాయి. ప్రస్తుతం జీ5లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం.

**కథ**

డీసీపీ రాజీవ్ కుమార్ (జాన్ అబ్రహం) ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ అధికారి. ఒక భయంకరమైన బాంబు పేలుడులో పూలు అమ్ముకునే అమ్మాయి చనిపోతుంది. దీనిని వ్యక్తిగతంగా తీసుకున్న రాజీవ్ కేసు దర్యాప్తు కోసం రంగంలోకి దిగుతాడు. ఈ దాడి వెనుక ఇరాన్, ఇజ్రాయెల్, భారత్ మధ్య నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు కారణమని తెలుస్తుంది. అడ్మినిస్ట్రేటివ్ అడ్డంకులు, దౌత్యపరమైన ఒత్తిళ్ల మధ్య రాజీవ్ స్వతంత్రంగా టెహ్రాన్ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతాడు. దీంతో అతన్ని పట్టుకోవడానికి విదేశీ ఏజెంట్లు వెంబడిస్తారు. ఎస్ఐ దివ్య రానా (మానుషి ఛిల్లర్), దౌత్యవేత్త శీలజ (నీరు బజ్వా) అతని ప్రయాణంలో కీలక పాత్రలు పోషిస్తారు. అస్రఫ్ ఖాన్ (హదీ ఖంజన్పూర్) అనే విలన్తో జరిగే ఈ పోరాటం, ఊహించని క్లైమాక్స్ ట్విస్ట్తో ముగుస్తుంది. ఆ ట్విస్ట్ ఏమిటి? ఈ గ్లోబల్ ఫైట్ లో హీరో గెలిచాడా లేదా ? అన్నదే కథ.

విశ్లేషణ

టెహ్రాన్ ఒక అంతర్జాతీయ రాజకీయ థ్రిల్లర్, అయినప్పటికీ దాని కథ, యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ క్షణాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. అరుణ్ గోపాలన్ దర్శకత్వం కథను ఉద్విగ్నంగా, రియలిస్టిక్ గా నడిపిస్తుంది. ఫార్సీ సంభాషణలు, ఢిల్లీ టెహ్రాన్ లొకేషన్లు సినిమాకు ప్రత్యేకంగా నిలుస్తాయి. అయితే, మొదటి 20 నిమిషాలు కథలోని రాజకీయ నేపథ్యం కొంత నెమ్మదిగా అనిపిస్తుంది. మూడవ భాగం నుండి సినిమా వేగం పుంజుకుంటుంది. రాజీవ్ మిషన్ ఆకర్షణీయంగా మారుతుంది. కానీ ఎడిటింగ్ మరింత షార్ప్ గా ఉంటే బాగుండేది. అలాగే క్లైమాక్స్ ట్విస్ట్ బాగుంది. కానీ కొంతమంది ప్రేక్షకులకు అది సంతృప్తికరంగా అనిపించకపోవచ్చు

జాన్ అబ్రహం తన గత చిత్రాల కంటే ఇందులో కోపిష్ఠి పాత్రలో ఆకట్టుకుంటాడు. మానుషి ఛిల్లర్ యాక్షన్ సన్నివేశాల్లో మెరిసినప్పటికీ, ఆమె పాత్రకు అంతగా ప్రాధాన్యత లేదు. నీరు బజ్వా శీలజగా బాగా నటించింది. హదీ ఖంజన్పూర్ విలన్గా భయంకరంగా కనిపిస్తాడు. ఫ్లాష్బ్యాక్ సన్నివేశాలు, కేతన్ సోధా సంగీతం హృదయాన్ని హత్తుకుంటాయి. అయితే కొన్ని సపోర్టింగ్ రోల్స్ ను మేకర్స్ పూర్తిగా ఉపయోగించుకోలేదు అన్పిస్తుంది.

**ప్లస్ పాయింట్స్** అబ్రహం, నీరు బజ్వా నటన యాక్షన్ సన్నివేశాలు సినిమాటోగ్రఫీ గ్లోబల్ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ సంగీతం

**మైనస్ పాయింట్స్** నెమ్మదిగా ప్రారంభమయ్యే కథ ఎడిటింగ్ క్లైమాక్స్

'టెహ్రాన్' ఒక రిఫ్రెషింగ్ యాక్షన్ థ్రిల్లర్. స్పై థ్రిల్లర్లను ఇష్టపడే వారికి వీకెండ్కు ఒక మంచి ఎంటర్టైనర్ దొరికినట్టే.

సూర్య
www.suryaa.com
17.8.2025

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

## 17.8.2025 నుంచి 23.8.2025 వరకు



గమనిక: గోచారఫలాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు

### మేషరాశి

**అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు కృతిక 1వ పాదము**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా రవి సింహరాశి ప్రవేశం, కేతువు తో కలయిక మానసిక ప్రశాంత తను పెంచుకోవాలి. చంద్రసంచారముతో ఆర్థిక విషయాలలో అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి. జీవిత భాగస్వా మితో, కుటుంబములోని సభ్యులతో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవ డంలో ఇబ్బంద ు లు, వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలు చేస్తారు. వారాంతంలో అధిక ఖర్చులు నియంత్రణ అవసరం కుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు. పూర్వ రుణములు చెల్లిస్తారు. మానసిక ప్రశాంతత కొరకు మెడిటేషన్, విందు వినోదాల్లో పాల్గొంటారు,

### వృషభరాశి

**కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు**

వారం ప్రారంభంలో సూర్యుడు సింహరాశి ప్రవేశం, చంద్ర సంచారం ఫలితాంశములను గమనించగా మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, జీవిత భాగస్వామికి సహకరిస్తారు. ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు. భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకో గలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం,. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాల లో, ఆర్థిక విషయాలలో అనవసర వ్యక్తుల ప్రమేయాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేస్తారు. భాగస్వామి కుటుంబ సభ్యులతో అభిప్రాయ బేధాలుకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలను అధిగమించాలి అన్న విధానాల్లో శ్రద్ధ తీసుకుంటారు. వారం చివరిలోనూతన వాహన కొనుగోలు కొరకు, భాగస్వామికి బహుమానాల కొరకు వెచ్చిస్తారు.

### మిధునరాశి

**మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో సింహల్లో సూర్యుడు, చంద్రసంచారం ఫలితములు గమనించగా ముఖ్యంగా సామర్థ్యం పెరుగుతుంది. తోబుట్టులతో, భాగస్వామితో అనవసర అపార్థములు తగ్గుతాయి ఆర్థిక ఖర్చులు నియంత్రించుకోవడానికి ప్రయత్నం చేస్తారు, ూనసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది.సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, సంతాన ఆరోగ్య సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు.ద్వేగాల అధికంగా ఉంటాయి. వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామి తోను వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్నచిన్నవిషయాలకికలహములు, అపార్థములు ఏర్పడే అవకాశం ఉన్న రిత్య జాగ్రత్తలు అవసరం. షాపింగులు, విందు వినోదాల్లో పాల్గొంటారు.

### కర్కాటక రాశి

**పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో లాభ చంద్ర సంచారము, ద్వితీయ సూర్య ప్రవేశముచే ఫలితాంశములను గమనించగా ఎదురు చూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు సంతానముతో అనుబంధము అనుకూలత, ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. సృజనా త్మకత పెరుగుతుంది, షాపింగులు విందు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. వారం మధ్యలో కుటుంబ సభ్యులతో వాగ్వాదము లకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. అనవసర ఖర్చులు, ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యము తగదు, ఎ

### సింహరాశి

**మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము**

వారం ప్రారంభంలో జన్మ సూర్యుడు ప్రవేశం, దశమ చంద్రసంచారం వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహవాతావరణం, వాహన సంబంధ విషయాలు కొంత అసౌకర్యంగా ఉంటుంది. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో సామాన్య ఫలితాలు. నూతన వాహనాలు, గృహములు సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం కూడా అందుకుంటారు. వారం చివర్లో విద్యార్థులకు విద్య సంబంధమైన విషయం మీద దృష్టి సారించాలి. కొంత సంతాన సంబంధ ఖర్చులు పెరుగుతాయి,

### కన్యారాశి

**ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు**

వారం ప్రారంభం ద్వాదశ స్థానంలో సూర్యుడు, నవమ చంద్రుడు ఫలితాంశములు గమనించగా బాధ్యతలు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. అలవాట్లకి కూడ దూరం మంచిది.ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు. ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచి తూచి వ్యవహరించాలి గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. మాటలు విషయంలో కుటుంబ వ్యవహారాలలో, ఆర్థిక విషయాలు అనుకూలం,

### తులారాశి

**చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3 పాదములు**

వారంప్రారంభంలో సూర్యుడు లాభ స్థాన ప్రవేశం, చంద్రుడు అష్టమ స్థానంలో సంచారం ఫలితాంశములను గమనించగా వృత్తిపరమైన విషయాల్లో తగిన శ్రద్ధ తీసుకొని ముందుకు వెళ్లాలి. ఆరోగ్యము తగిన శ్రద్ధ తీసుకోవాలి. మానసిక ప్రశాంతతను పెంపొందించుకునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి. ఆధ్యాత్మికపెరుగుతుంది, దైవచింతన సంకల్పబలంతో అనుకున్నది సాధిస్తారు. జీవిత భాగస్వామి కుటుంబసభ్యులకి సహకారం, మీ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, చాలాకాలంగా ఎదురు చూస్తున్న ఆర్థిక విషయాలు, మైత్రి బంధాలు బల పడతాయి. ఆర్థిక సంబంధమైన విషయాలలో వాగ్వాదాలలో, అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, వైరాగ్యాన్ని అధిగమించాలి. విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, అశాంతిని కలిగిస్తాయి.

### వృశ్చిక రాశి

**విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో సప్తమ స్థానంలో చంద్ర, దశమ స్థానసూర్య సంచారములు, ఫలితాంశములను గమనించగా మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. మీ చుట్టూ ఉన్న సంఘంలో గుర్తింపు గౌరవం, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. వారం మధ్యలో ప్రయాణాల్లో చికాకుల్ని, అధిగమించాలి. ముఖ్యమైన విషయాలు వాయిదా మానసిక అశాంతి. ఆకస్మి కంగా అనవసరమైన ఖర్చు,

### ధనస్సు రాశి

**మూలా 1,2,3,4 పాదములు - పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము**

వారం ప్రారంభంలో ఆరోగ్యం సామాన్యము గా ఉంటుంది, ఇబ్బందిపెట్టే వ్యక్తులతో చికాకులు, కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు సామాన్యము. రుణాలు చెల్లిస్తారు, శ్రమతో వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి. కంటి ఆరోగ్యం లో శ్రద్ధ తీసుకోవాలి, ఆహార నియమాలు పాటించాలి, ఆకస్మిక: విమర్శలకు, సోదర వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మధ్యవర్తిత్వం పనికిరాదు. వారం చివరిలోవృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు.నూతన వృత్తులకు ప్రయత్నం చేసేవారికి మంచి అవకాశాలు. ప్రయాణాలకు అవకాశం. ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. ఆలోచనలు ఫలిస్తాయి,

### మకరరాశి

**ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు**

వారం ప్రారంభంలో సూర్యుడు అష్టమ స్థాన ప్రవేశం, చంద్రుడు పంచమ స్థాన సంచారం ఫలితాంశములను గమనించగా విద్యార్థులకి అలక్ష్యము తగదు. దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశా ములు. సంతాన సంబంధ విషయాలలో, నూతన ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ఆలోచనలు చేస్తారు, మాన సిక ప్రశాంతత తక్కువ. శ్రమ అధికం. కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విష యాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. ఇతరుల సహకారాన్ని తీసుకునేటప్పుడు వైరాగ్య ధోరణిని వదిలేయాలి. తోబుట్టువులుతో వైరికి దూరంగా ఉండాలి. ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. వారము చివరిలో ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా శ్రమ ఫలితాలు ఇస్తాయి.

### కుంభ రాశి

**ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

వారంప్రారంభంలో సూర్యుడు సప్తమ స్థాన ప్రవేశం, చంద్రుడు చతుర్ధ స్థానము నుండి సంచారం ఫలితాం శములను గమనించగా మానసిక ప్రశాంతత కొంత తక్కువగా ఉంటుంది. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ. స్త్రీ సంతానం అభివృద్ధి విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. పురుష సంతానం మీద, వారి అలవాట్లు, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని కేటాయించాలి ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. వారం చివరిలో పనులు కొంతవరకు ముందు కదులుతాయి. కుటుంబసభ్యుల, భాగస్వామి సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు.

### మీన రాశి

**పూర్వాభాద్ర 4వ పాదము - ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో షష్ఠ స్థాన సూర్య ప్రవేశం, తృతీయ చంద్రుడు ఫలితాంశములను గమనించగా దగ్గర ప్రయాణాలకు అవకాశం, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. ప్రయాణాలలో అధికశ్రమ, నూతన వ్యక్తుల పరిచయాలు. వ్యక్తిగత ఆరోగ్యవిషయంలో, అధికఖర్చులు, వృత్తిపరమైన చికాకులు, ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. ఆరోగ్య, వాహన విషయాలు జాగ్రత్త.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**

ఎమ్మెస్సీ (గణితం), ఎం.ఏ( జ్యోతిషం గోల్డ్‌మెడల్), ఎం.ఏ (ఫలిత జ్యోతిషం), పిజిడిప్లమో (జ్యోతిర్వైద్యం-గోల్డ్‌మెడల్), పిజిడిప్లమో (ఇంజనీరింగ్ వాస్తు), పిహెచ్.డి (జ్యోతిషం-గోల్డ్‌మెడల్)

9849250852 - 7506976164 - padma.suryapaper@gmail.com, www.padmamkuhi.com (అపాయింట్ మెంట్ ద్వారానే సంప్రదించవలెను)



సూర్య
www.suryaa.com
17.8.2025





భాగ్యశ్రీ బోర్సే